


## సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

16 లో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 04, జనవరి 2025 16 పేజీలు


# పన్నుల వసూళ్లపై.. ఫోకస్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు కాకపోవడంతో పల్లె సీమలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ప్రత్యేక అధికారులు నిధులు లేక అప్పులు తెచ్చి పనులు చేస్తున్నారు. బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో పన్నుల వసూళ్లపై దృష్టి సారించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.58, 88,32,469 రూపాయలు వసూలు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 8,32,82,193 రూపాయలు వసూలు చేశారు. ఇంకా రూ.50,55,50,276 రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. బకాయి పడ్డ పన్నులను ఎన్నికలలోపే వసూలు చేస్తే గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరి అభివృద్ధి పనులు చేపట్టుకునే అవకాశం ఉంటుంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభమై ఎనిమిది మాసాలు గడిచిన నిర్ణయించిన మేరకు పన్నులు వసూలు కాలేదు. ప్రస్తుతము గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు వరుస పనులు వస్తున్నాయి. సమగ్ర కుటుంబ సర్వే పూర్తికాగానే ఇందిరమ్మ గృహాల సర్వే మొదలైంది. సర్వేలోని వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. వరుస పనులతో బిజీగా ఉన్న

- ఆదాయ వనరులు సమకూర్చుకునే చర్యలు
- ఎన్నికలలోపే వసూలు చేసేలా కృషి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు




**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)** గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. 2024 ఫిబ్రవరి 1 నుండి గ్రామపంచాయతీలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. నిధులు లేక గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి పనులు చేపట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక అధికారులు కూడా అభివృద్ధి పనులు చేపట్టాలంటే నానా తంటాలు పడుతున్నారు. ఆదాయ వనరులు సమకూరాలంటే గృహాల పన్నులు వసూలు చేయక తప్పదు. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు గృహాల పన్నుల వసూళ్ల పై ఫోకస్ పెట్టారు.

# విస్తరణ దిశగా.. అడుగులు

- జిల్లాలో పెరగనున్న సహకార సంఘాలు
- అభిప్రాయ సేకరణలో నిమగ్నమైన అధికారులు

**భువనగిరి, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాలను విస్తరించే దిశగా కసరత్తు చేస్తుంది. ఫలితంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 107 సహకార సంఘ స్థానాలు మరిన్ని పెరగనున్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం 21 సహకార కేంద్రాలు ఉండగా... మరో 40 సహకార సంఘాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవంగా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉండగా పోచంపల్లి మండలంలో జూలూరుపోచంపల్లి, వలిగొండ మండలంలో ఆరూర్ వలిగొండ, సంస్థాన్నారాయణపురం మండలంలో బుజ్జసంస్థనారాయణపురం, యాదగిరిగుట్ట మండలంలో మంగపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి మండలంలో చందుపట్ల, భువనగిరి అనే సొసైటీలు కొనసాగుతుండగా మిగిలిన 12 మండలాల్లో ఒకే ఒక్క ప్రాథమిక సహకార కేంద్రాలు కొనసాగుతున్నాయి.






# భూములకు సంబంధించి సంతకం చేయని ఖాతాలను పరిశీలించాలి

- మాత ,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి
- గ్రామాల్లో ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

**కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త**

ధరణి పోర్టల్ లో అన్ని మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె కట్టంగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ ను పరిశీలించారు. పోర్టల్ లో వివిధ మాడ్యూల్స్ కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను, ఫైళ్లను ఆమె పరిశీలించి తహశీల్దార్ ప్రసాద్ కు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. భూములకు సంబంధించి ఇప్పటివరకు సంతకం చేయని ఖాతాలను గ్రామలవారీగా పరిశీలించాలని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మీ సేవ దరఖాస్తులను సైతం ఆమె సమీక్షించి వేగవంతం చేయాలని చెప్పారు. అనంతరం

# పన్నుల వసూళ్లపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

పంచాయతీ కార్యదర్శులు గృహాలకు సంబంధించి టాక్స్ వసూలు చేయాలంటే భారంగా మారింది. దీంతో గ్రామాల్లో ట్యాక్స్ బకాయిలు పేరుకుపోతున్నాయి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తారు. సమయం దగ్గర పడుతుండడంతో అధికార యంత్రాంగము గృహాలకు సంబంధించి టాక్స్లు వసూలు చేయాలని చర్యలు చేపట్టింది. ఆదాయ వనరులు లేక పారిశుధ్య కార్మికులకు సైతం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీలకు నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం లైసెన్సులు, గృహాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొంత మొత్తంలో వచ్చిన ఆదాయం ఎస్ టి ఓ కార్యాలయంలో జమ చేయాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా పారిశుధ్య కార్మికులు మాత్రం నెలవారిగా వేతనాలు పొందక నానా ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలను పెంచాలని కార్మికులు చేస్తున్న ఆందోళనకు ఫలితం లభించలేదు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జనవరి 14 తర్వాత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా జిల్లా కలెక్టర్లు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసి ఉంచారు. ఓటర్ల జాబితాలను సైతం విడుదల చేశారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల నోటీసు బోర్డుపై, గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. అధికార యంత్రాంగము మాత్రం ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో గ్రామాల్లో గృహాలకు సంబంధించి బకాయి పడ్డ టాక్స్ వసూలు చేసే విషయమై అధికారులు దృష్టి సారించారు. వరుస పనులతో బిజీగా ఉన్నా పంచాయతీ కార్యదర్శులు ఇప్పుడిప్పుడే పనుల ఒత్తిడి నుండి బయటపడుతున్న నేపథ్యంలో గృహాల పన్నులు వసూలు చేయాలని అధికారులు కార్యదర్శులకు సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఎన్నికలను నిర్వహించేందుకు సుముఖంగా ఉంది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు కృషి చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ నిధులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరాలంటే గృహాల సంబంధించి టాక్స్ లు వసూలు చేయక తప్పదు. కాగా గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అధికారులు గుర్తులను కూడా సిద్ధం చేశారు. బ్యాలెట్ పత్రాలను ప్రింటింగ్ కు ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించి పనులు యుద్ధ ప్రాతిపదికపై కొనసాగుతున్నాయి. అధికారులు ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్న తరుణంలో గృహాల పన్నులు వసూలు చేసే విషయంలో పంచాయతీ శాఖ అధికారులు చొరవ తీసుకుంటున్నారు.

# విస్తరణ దిశగా అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని నల్గొండ జిల్లాలో 42, సూర్యాపేట జిల్లాలో 45, యాదాద్రి జిల్లాలో 20 సహకార కేంద్రాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ప్రతి 5వేల మంది రైతులకు ఒక క్లస్టర్‌గా ప్రమాణికం తీసుకుని నూతన సహకార సంఘాలను విస్తరించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను విస్తరించే దిశగా అడుగులు వేయడంతో పాటు అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర టెస్కాబ్ నుంచి జిల్లా స్థాయిలోని జిల్లా సహాయ అధికారులకు ఆదేశాలు అందాయి. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని సహకార సంఘాల చైర్మన్‌ల, సీఈవోల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సహాయ అధికారి కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సహకార కేంద్రాల విస్తరణలపై అభిప్రాయ సేకరణ సేకరించారు. ఇదే పరిస్థితి సూర్యాపేట, నల్గొండ జిల్లాలో అభిప్రాయ సేకరణ జరిగింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం జిల్లా పరిధిలోని వలిగొండ, సంస్థాన్‌నారాయణపురం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, భువనగిరి మండలాల్లో రెండేసి సహకార సంఘ కేంద్రాలు ఉండగా, మిగిలిన 12 మండలాల్లో ఒకే ఒక్క సహకార కేంద్రం ఉండడంతో ఆశించిన స్థాయిలో రైతులకు సేవలు అందడం లేదన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తం అవుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌లను విస్తరించే దిశగా అడుగులు వేస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా మరో 215 సహకార కేంద్రాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం 5వేల మంది రైతులకు ఒక క్లస్టర్‌గా ప్రమాణికంగా తీసుకుని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 314 క్లస్టర్‌లు ఏర్పాటు చేయగా అందులో యాదాద్రి జిల్లాలో 92, సూర్యాపేట జిల్లాలో 81, నల్గొండ జిల్లాలో 140 క్లస్టర్‌ల చొప్పున ప్రస్తుతం రైతులకు సేవలందిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 589 మండలాలు ఉండగా వాటిలో 81 మండలాల్లో ఒక్క సహకార కేంద్రం కూడా లేదు. మరో 272 మండలాల్లో ఒకే ఒక్క సహకార కేంద్రంగా రైతులకు సేవలంది స్తున్నాయి. కనీసం ప్రతి మండలంలో రెండు సహకార కేంద్రాలను విస్తరించే దిశగా జిల్లా సహాయ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించే పనిలో నిమగ్నమయ్యారు. ఇదే విషయంపై నేడు రాష్ట్ర స్థాయిలో టెస్కాబ్ ఆధ్వర్యంలో నిర్వహించే బ్యాంకర్ల సమావేశంలో ఏ ప్రమాణికం మీద సహకార సంఘాలను విస్తరించాలనే అంశాలపై నిర్ణయం తీసుకునే అవకశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. వాస్తవంగా 2019లోనే సహకార సంఘాలను విస్తరించే దిశగా అడుగులు వేసినప్పటికి సహకార సంఘాల ఎన్నికల షెడ్యూల్ సమీపించడంతో అప్పట్లో ఆ ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పడింది. ఫిబ్రవరి మొదటి వారంలో సహకార పరపతి కేంద్రాల పాలకవర్గం గడువు ముగుస్తుండడంతో జనవరి 3వ వారంలోనే సహకార సంఘాలను విస్తరించే దిశగా అడుగులు వేసి క్షేత్రస్థాయిలోని పాలకవర్గాల ఆమోదంతో తీర్మాణాలు సేకరించాలని ప్రభుత్వం గట్టిగా వాధిస్తుంది.

# భూములకు సంబంధించి సంతకం చేయని ఖాతాలను పరిశీలించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్థానికంగా ప్రసవాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని , గత నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టంగూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శిశు మరణాలు సంభవించడం పట్ల ఆమె స్పందిస్తూ తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి ప్రసవం సందర్భంగా ఇబ్బందులు పడకుండా, అలాగే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చేందుకు ,మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం తీసుకోవడంపై గర్భిణీ స్త్రీలతో పాటు, తల్లిదండ్రులు, అత్తమామలకు అవగాహన కల్పించాలన్నారు. నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎంపిడిఓ జ్ఞాన ప్రకాష్ తో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఇటీవల కాలంలో గ్రామాలలో వీధి కుక్కల బారిన పడేవారి సంఖ్య పెరుగుతున్నదని, వీటిని తగ్గించేందుకు పారిశుధ్యం ఒకటే మార్గం అని ,ముఖ్యంగా ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల కుక్కలు ఎక్కువగా పెరిగేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఇలా చేయకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఎంపీడీవోలు, వైద్యాధికారులతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. కట్టంగూర్ మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞానప్రకాష్ రావు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి.శ్వేత, డిప్యూటీ తహశీల్దార్ జే.సుకన్య, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, రెవెన్యూ, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**పెద్దవూర, జనవరి 3 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దీరావత్ బాలు నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో స్త్రీ విద్యకు నిజమైన దార్శనికురాలు, ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతార, దళిత, బహుజన స్త్రీ జనోధరణకు, మహిళా విద్య సాధికారతకు నిరంతరం కృషి చేసి తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న వివక్షతను, రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆశ్రమ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి ఆశ్రమ పాఠశాలలో బోధిస్తున్నటు వంటి మహిళా సిబ్బందిని సన్మానించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపి స్వీట్లను పంచడం జరిగింది. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీరావత్ బాలోజీ నాయక్, వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు కె.రామ్ రెడ్డి, కృష్ణ సైదులు, షబ్బీర్, శ్రీను, సంధ్య, శాంతి, షహీన్, జ్యోతి పాల్గొన్నారు.

## ఆంజనేయ ఎరువుల దుకాణంలో దొంగతనాలకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు

**పెద్దవూర, జనవరి 3 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఆంజనేయ ఎరువుల దుకాణంలో గుర్తు తెలియని దొంగలు గురువారం రాత్రిపూట షాపు వెనకవైపు గల రేకులు కట్ చేసి షాపులోకి వెళ్లి కౌంటర్‌ని పగులగొట్టి అందులో నుండి సుమారు రూ.40వేల నగదును దొంగిలించారని, షాపుకు పక్కనే ఉన్న చిరంజీవి అను అతని హార్డ్‌వేర్ షాప్‌లో, సతీష్ అతని బైక్ మెకానిక్ షాపులో కూడా అట్టి గుర్తు తెలియని దొంగలు షాపుల యొక్క వెనకవైపు గల రేకులను పగులగొట్టి షాపులో దొంగతనానికి ప్రయత్నించారు. నగదు కాని, ఇతర వస్తువులను కానీ తీసుకెళ్లలేదు. ఆంజనేయ ఆగ్రిమార్టు షాప్ యజమాని గిరిధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ వీరబాబు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దొంగతనాలు జరుగుతున్నందున షాపు కౌంటర్లలో అధిక మొత్తంలో డబ్బులు పెట్టడం కాదని, విలువైన వస్తువులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని పెద్దవూర ఎస్ఐ వీరబాబు సూచించారు. వీరి వెంట వెంకటరామిరెడ్డి, నాగేశ్వర్‌రావు, యాదయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

## వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 3 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో అతి ప్రాచీన దేవాలయమైన శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి పట్టణంలోని పుర ప్రముఖులు, పారిశ్రామిక ఎత్తలు, భక్తులు సహకరించాలని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి కోరారు. శుక్రవారం దేవాలయంలో వేణుగోపాలస్వామి శోభాయాత్ర సన్నాహక సమావేశం పట్టణ ప్రముఖులతో నిర్వహించి మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న అంగరంగ వైభవంగా స్వామివారి శోభాయాత్ర నిర్వహించడానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. దేవాలయంలో ఉన్న 9 వాహనాలపై ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి శోభాయాత్ర ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, జిల్లాలోనే ఈ శోభాయాత్రకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలుపుతూ ఈ కార్య క్రమానికి ఆరోజు ఉదయం 5గం.లకే అశేషమైన భక్తబృందం, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఎరగాని నాగన్నగౌడ్,మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య,జక్కుల వెంకయ్య,తన్నీరు మల్లికార్జున్,కస్తాల శ్రావణ్‌కుమార్,మాశెట్టి అనంతరాములు,బచ్చు రామారావు,బెల్లంకొండ అమర్,యర్రంశెట్టి పిచ్చయ్య,కొండయ్య,రామిశెట్టి రాము,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,గుండా రమేష్,నర్సింగ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నా రు.

## దొంగతనం కేసులో దళిత యువకుడిని చిత్రహింసలు

**- దెబ్బలు తాళలేక పోలీస్‌స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం**

**- చికిత్స నిమిత్తం యువకుడిని జిల్లా ఆస్పత్రికి తరలింపు**

**- ఎస్ఐని సస్పెండ్ చేయాలని దళిత సంఘాల నాయకుల డిమాండ్**

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 3 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ఫణిగిరి గట్టు వద్ద ఉన్న రైతువేదికలో చోరీ జరిగిందని ఒక యువకుడిని హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య చితకబాదిన సంఘటన లో బాధితుడు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు ఊదరి గోపి తెలిపిన వివరాల ప్రకారం ఫణిగిరి గట్టు వద్ద ఉన్న రైతువేదికలో గత సంవత్సరం నవంబర్ నెలలో చోరీ జరిగి గుర్తు తెలియని వ్యక్తులెవరో రూ.3.70 లక్షల విలువైన టివి. కంప్యూటర్, ఇతర సామాగ్రిని దొంగిలించారని ఏఈవో ప్రణయ్ పోలీస్‌లకు ఫిర్యాదు ఇచ్చారని తెలిపాడు. అయితే రైతువేదికకు ఉన్న రెండు తాళం చెవులు ఒకటి వాచ్‌మెన్‌గా పని చేస్తున్న తన తల్లి పార్వతమ్మ, రెండవది ఏఈవో ప్రణయ్ వద్ద ఉంటాయని తెలిపారు. తన తల్లికి ఆరోగ్యం బాగాలేక అప్పుడప్పుడు తన విధులు తాను చేసే వాడినని అయితే దొంగతనం విషయంలో అనుమానం పేరుతో తనను గత కొంతకాలంగా పోలీస్‌స్టేషన్‌కు పిలిపిస్తూ ఎస్ఐ, కానిస్టేబుళ్లు చేయని నేరాన్నిఒప్పుకోవా లని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ప్రతిసారి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బూతులు తిడుతూ కొడుతుండటంతో తట్టుకోలేక గన్నేరుపప్పు నీళ్లలో కలుపుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. అయితే ఈ కేసు విషయంలో రైతువేదిక తాళాలు ఇద్దరి వద్ద ఉంటే తననే పోలీసులు బాధ్యుడిగా చేసి వేధించడం, కొట్టడం ఎంత వరకు సమంజసమని బాధితుడు ఊదరి గోపి ఆవేదన వ్యక్తం చేశారు. తనను, తన తల్లి పార్వతమ్మను పోలీసులు చేయని నేరాన్ని ఒప్పుకోమని బలవంతం చేయడంతోపాటు తనను ఇష్టం వచ్చినట్లుగా కొట్టారని ఈ విషయంలో పోలీసులు ఏఈవోకు అనుకూలంగా వ్యవహరించి తనను, తల్లిని ఇబ్బందులపాలు చేశారని, ఏఈవోను మాత్రం విచారించలేదని ఈ విషయంలో ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అయి తే గన్నేరుపప్పు ద్రావకం సేవించి ఆత్మహత్యయత్నానికి పా ల్పడిన ఊదరి గోపిని మొదట చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఏమీ చెప్పలేని విధంగా ఉందని తల్లి పార్వతమ్మ తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

డిఎస్పి శ్రీధర్ రెడ్డి

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

2కేజీల గంజాయి, 4ద్విచక్ర వాహనాలు,6సెల్ ఫోన్లు స్వాధీనం



**మునగాల జనవరి 3 ప్రభాతవార్త** కోదాడ డివిజనల్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సరఫరాపై గంజాయి వినియోగదారులపై ఉక్కు పాదం మోపుతామని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నారు, శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలలో ఇతర రాష్ట్రాల నుండి గాంజాయి తక్కువ ధరకు కొని అక్రమ రవాణా చేస్తు ఎక్కువ ధరకు అమ్ముతున్న గంజాయి ముఠా పట్టుబడినట్లు తెలిపారు.మునగాల మండల పోలీసులు జనవరి 2న అదుపులోకి తీసుకొని విచారించగా. .ఒరిస్సా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతానికి చెందిన పంగి సీతారాం అను వ్యక్తి చిత్రకొండ చుట్టుపక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరకు గాంజాయిని కొనుగోలు చేసి కోదాడ మండలం దొరకుంటకు చెందిన వీరబోయిన మధు, కొమ్మ గాని సాయి, చాపల రాకేష్, నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామానికి చెందిన భీమశెట్టి మహేష్, గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన కొచ్చర్ల ప్రేమ్ కుమార్, మునగాల మండలం నారాయణ గూడెం గ్రామానికి చెందిన కొచ్చెర్ల కేరి, చిలుకూరు మండలం పోలేని గూడెం గ్రామానికి చెందిన తిరగమల్ల యశ్వంత్, పసుపులేటి శబరినాథ్, తదితరులకు 2కేజీల గంజాయిని 20వేల రూపాయలకు అమ్మకం చేసేందుకు జనవరి 2న మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పక్కన మిడ్ ల్యాండ్ హోటల్ వెనక శ్రీకృష్ణ హోమ్స్ వెంచర్ నందు తొమ్మిది మంది గంజాయి ముఠా కలవగా వారిని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో చాకచక్యంగా అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 20 వేల రూపాయల విలువ చేసి 2 కేజీల గంజాయినీ, 4 ద్విచక్ర వాహనాలు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం వేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంఘటనలో నిందితులు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుంది అని తెలిపారు,ఈసందర్భంగా నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది ని డిఎస్పి అభినందించారు.

## యదేచ్ఛగా గుట్కా వ్యాపారం
## కొత్త తరహాలో బైక్ పై విక్రయాలు

*నిడమనూరు ప్రభాత వార్త జనవరి 3*





ఓవైపు ప్రభుత్వం గుట్కాలపై నిషేధం విధించినప్పటికీ అక్రమార్కులు గుట్కా వ్యాపారాలను యదేచ్ఛగా నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధి కారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గత కొంతకాలంగా నిడమనూరు మండల కేంద్రంలో గుట్కా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతుంది. గుట్కా మాఫియా కొత్త తరహాలో వ్యాపారానికి తెరలేపుతున్నారు. అక్రమార్కులు మోపెడ్ లపై లగేజీ బ్యాగుల్లో గుట్కాలను విక్రయిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. మిర్యాలగూడ నల్లగొండ పట్టణాల నుండి నిత్యం పదుల సంఖ్యలో చిరు వ్యాపారుల వాహనాలతో గుట్కాలను తరలిస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా చిన్నపాటి లగేజ్ బ్యాగుల్లో కూరగాయల బ్యాగుల్లో తీసుకువచ్చి పాన్ షాపులు, హోటళ్ల వద్ద విక్రయిస్తున్నారు. గుట్కా నిషేధంపై ఓవైపు ప్రభుత్వం విస్తృత ప్రచార నిర్వహిస్తున్నప్పటికీ అక్రమార్కుల వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాస్థాయిలో మాఫియా అవతారమితి చిరు వ్యాపారుల సహకారంతో వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తున్నారు. అక్రమార్కుల ఆగడాలను నిర్వహించాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మండల కేంద్రంలో నిత్యం పలుచోట్ల గుట్కా వ్యాపారాలు కొనసాగుతున్నప్పటికీ పట్టించుకోని నాథుడే లేడని దీంతో గుట్కా వ్యాపారులకు అంది వచ్చిన అవకాశంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుట్కా విక్రయాలతో యువత తమ ఆరోగ్యాన్ని తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ నిలువరించాల్సిన పాలకులు కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప ఆచరణలో సాధ్యం కావడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఆదర్శ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి ౦3 జనవరి ప్రభాత వార్త:** స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు, శుక్రవారం నాడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం మహిళా ఉపాధ్యా యులను ఘనంగా శాలువాలతో సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర దీపాన్ని వెలిగించిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించు కోవడం జరుగుతుంది, కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు, భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు, సావిత్రిబాయి పూలే జయంతి వేడు కలను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయురాల దినోత్స వంగా గుర్తించిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్, చంద్రమోళి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనయ్య, మహిళా ఉపాధ్యాయురాలు పద్మావతి, సరిత, విజయ, షాహిణి, ఉపాధ్యాయులు వెంకటరమణ కృష్ణయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,



## సావిత్రీ బాయి పూలే జీవితం స్పూర్తిదాయకం

*హాలియా, ప్రభాకర్, జనవరి 3:*



మహిళా విద్యాభివృద్ధి కోసం సామా జిక దురాచారాలను నిర్మూ లించేందుకు తాడిత, పీడిత ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అనగారిన వర్గాల ప్రజల్లో ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు విద్యా వసరమని అనగారిన వర్గాల మహిళల కోసం అనేక పాఠశాలలను నెలకొల్పిన సావిత్రి బాయి పూలే జీవితం స్పూర్తిదాయకమని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. శుక్రవారం అనుమల మండలం నాయుడుపాలెం గ్రామంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి అనేక పాఠశాలను స్థాపించి అణగారిన,పీడిత వర్గాల మహిళల చైతన్యం కోసం, సాంఘిక దురాచారాల,మూఢ నమ్మకాల నిర్మూలన కోసం తన జీవితాంతం అలుపెరుగని కృషి చేసిన గొప్ప మానవతా వాది సామాజిక సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో మేగావత్ మంగా బాయి, లక్ష్మీ బాయి, యడవెల్లి సీతారామయ్య, యడవెల్లి కృష్ణ ప్రసాద్, వడ్త్యా వాల్యా నాయక్, మేగావత్ హాతీరామ్, బాలు, రమావత్ రాజు, గురజాల రాకేష్, చౌదరి, దరావత్ డాకు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విదేశీ బౌద్ధ పరిశోధకులను బుద్ధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 3 :*



బుద్ధవనంలోని బౌద్ధ శిల్పాలు తమనేంతో ఆకట్టుకున్నాయి అని విదేశీ బౌద్ధ పరిశోధకులు ప్రొ. సారా కెన్డర్ లైన్, ప్రొ. జాఫ్రిషా అన్నారు. బౌద్ధ ప్రదర్శనశాలల నిపుణులైన న్యూజిలాండ్కి చెందిన ప్రొ. సారా ఆస్ట్రేలియాకు చెందిన ప్రొ. జాఫ్రీషా ఇంకా, హాంకాంగ్ నుంచి వచ్చిన మరో ఇద్దరు బౌద్ధ పరిశోధకులు నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించి నట్టు బుద్ధవనం కన్సల్టెంట్ డా.ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. ఆయన, బుద్ధ వనంలోని వివిధ విభాగాలు, మహాస్తూపం చుట్టూ ఉన్న శిలా శిల్పాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు దమ్మచారి శాసన, డా. రవి చంద్ర, డి. ఆర్. శ్యాంసుందర్ రావు, సిబ్బంది విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


*..కొండ మల్లె పల్లి ప్రబాత వార్త జనవరి 03*



అక్షర దీపాన్ని వెలిగించిన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి లోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి గారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజంలో బాలికల చదువుల కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని వారి సేవలను మాజీ ఎంపీపీ గారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు యేకుల అనిత, ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, జితేందర్ యాదవ్, బచ్చనబోయిన అనిల్,నవకాంత్, పసుపులేటి శివ కుంచాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:*



సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి లో శుక్రవారం మహిళా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఉపాధ్యాయులు అస్మతార బేగం, జి.మాధవి, దివ్యలక్ష్మి, ఓ.సరితలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న,కురుమారెడ్డి, జి. రామకృష్ణ, చింతల వెంకటేశ్వర్లు, సైదులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశాంత్ కుమార్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**కోదాడ, జనవరి 3, ప్రభాతవార్త:**

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను పట్టణంలోని పలు సంఘాలు, కళాశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (వి.శీ.శీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డా.హడాస రాణి మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులుగా ఎదిగే క్రమంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదన్నారు. కుటుంబం లో మహిళ చదువుకుంటే కొన్ని తరాలు విద్యావంతులవుతారని సావిత్రీ బాయి సమాజానికి అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వి. శ్రీలత, డా.నిర్మలకుమారి,వి వేంకటేశ్వర రెడ్డి, కళాశాల అధ్యాపకులు నాగిరెడ్డి, సైదిరెడ్డి, సత్యవాణి, జి.ఎల్.ఎన్ రెడ్డి, సుమలత, శ్రీలక్ష్మి ,కళాశాల పిజికల్ డైరెక్టర్ ప్రాన్సిస్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. యం ఎస్ విద్యా సంస్థల లో ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, సభ్యులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయు రాలు, గొప్ప రచయిత,బడుగు బలహీనవర్గాల మహిళల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని



అన్నారు.ఆనాడు సమాజంలో ఎన్నో అవమానాలకు,ఉన్నత వర్గాల నుండి దాడులకు గురి ఐనప్పటికీ అన్నింటినీ ధైర్యం గా భర్త సహకారం తో ఎదుర్కొని మహిళలు విద్య ద్వారానే అభివృద్ధి లోకి వస్తారని విద్యాభివృద్ధికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు,ప్రజా చైతన్య వేదిక బాధ్యులు బంగారు, హరికిషన్,అధ్యాపకులు పి.గంగాధర్ రావు ,విజయ భాస్కర్,వెంకటరెడ్డి,శ్రీనివాస రావు, నాగేశ్వర రావు,వీరాస్వామి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్య ద్వారానే మహిళా అభ్యున్నతి

**కోదాడ జనవరి 3, ప్రభాతవార్త:**



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన " తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. విద్య, సేవ, సాహిత్యం, మూడు రంగాలలో సావిత్రిబాయి పూలే చేసిన కృషి నీ కొనియాడినారు. నేటి బాలికలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఎదగాలని తెలిపారు. విద్య ద్వారానే మహిళాఅభ్యున్నతి సాధ్యమని తెలిపారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు నివాళు లర్పించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యా యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి .మార్కండేయ, మహిళా ఉపాధ్యాయులు మీనాక్షి, పద్మావతి, హేమలత, కళ్యాణి ,కరుణ, కనకమ్మ,రాణి,సునీల,సరిత,పద్మ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి



**నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్త**

పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు. అందించి శుక్రవారం విద్యార్థులతో కలిసి నడిగూడెం ఎమ్మార్వో కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 4,500 కోట్ల ఫీజుబకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ప విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పై చదువుల కొరకు కాలేజీ యాజమాన్యాల దగ్గరికి సర్టిఫికెట్ కోసం వెళ్తే, ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు డబ్బులు చెల్లించి తీసుకోవాలని అంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్కు పక్క భవనాలు కట్టించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్లీజ్ రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టినందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల కష్టాలు తెలుసుకొని విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరరావు రాజుల మనితేజ నరేష్ సురేష్ సతీష్ నవీన్ నాయుడు రాకేష్ ముదిరాజ్ గణేష్ చారి నాగరాజు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

**నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్త**



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్ ను గ్రామ ముస్లిం పెద్దలు, యువకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉన్న దని రైతుల సమస్యలను పరిష్కరించి వ్యవసాయ మార్కెట్టు అభివృద్ధి చేస్తూ. ప్రజలకు మరింత సేవ చేసి గ్రామానికి, మండలానికి, నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. పార్టీని నమ్ముకుని పని చేసిన వ్యక్తికి చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర మంత్రివర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్కే రియాజ్, జలాలుద్దీన్, జానీ, షరీఫ్, మున్నా, ఇమామ్, రషీద్, జానీ మియా, గౌసు,ఫయాజ్,దస్తగిరి, ఇస్మాయిల్, ఆసిఫ్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

### తహశీల్దార్ హిమబిందు

**అనంతగిరి జనవరి 03 ప్రభాత వార్త:** స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే అని తహసిల్దార్ హిమబిందు ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి బిల్డింగులో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి అధికారులు పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పులే అన్నారు. సావిత్రి బాయి పులే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా



అనంతగిరి హై స్కూల్ హెచ్ ఎం ఎస్ కే సలీమా,ఖానాపురం హెచ్ఎం విజయరాణి, పాలవరం పీఎస్ హెచ్ఎం సీతామహాలక్ష్మి, అమీనాబాద్ పీఎస్ ఉపాధ్యాయురాలు ఉమాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ టి వి రమేష్, మీరవలి, శేఖర్, మహిళ ఉపాధ్యాయురాలులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల వక్తృత్వ ఒలంపియాడు పోటీలు

**చిలుకూరు జనవరి 3 ప్రభాత వార్త**



మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల స్థాయి ఈ ఎల్ టి ఏ ఆంగ్ల వక్తృత్వ పోటీలు మరియు ఒలంపియాడు పరీక్షలు ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు అభినందన పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం గురవయ్య ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఆంగ్ల ఉపాధ్యాయులు రామయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మునగాల జనవరి 3 ప్రభాతవార్త**

దేశానికి స్వాతంత్రం రావడానికి పూర్వమే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయినిరాలుగా సేవలందించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్య క్రమాన్ని పలువురు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నందు పాఠశాల ప్రిన్సిపల్ సైదులు గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయునిలను సన్మానించారు, అదేవిధంగా మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జిల్లా నాయకురాలు జూలకంటి విజయలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు పచ్చిపాల రామకృష్ణ యాదవ్, పోలంపల్లిసుధాకర్ గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బిసి విద్యార్థి సంఘం నాయకులు, ఐద్వా మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయానికి బీరువా బహుకరణ

*కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయానికి మూడు దుడ్ల సాయిలు లక్ష్మమ్మ జ్ఞాపకార్ధం వారి కుమారులు, కోడళ్ళు దేవాలయానికి బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మూడుదుడ్ల సాయిలు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

*డిండి, జనవరి 3, ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివానందం, లక్ష్మయ్య, అజయ్, శివాజీ, సురేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



..అధ్యాపకులు ,సిబ్బంది సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడతా

...మండలంలోని కెజిబీవిని సందర్శించిన ఎమ్మెల్యే

*మర్రిగూడ,జనవరి3,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల రెడ్డి శుక్రవారం సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే పాఠశాల తరగతి గదులు,డార్మెటరీ హాల్స్‌ను పరిశీలించారు.పాఠశాలలో బాలికలకు తరగతి గదులులేవని,డార్మెటరీ హాల్స్ సరిపోవడంలేదని,డ్రైనేజీ సమస్య, విద్యుత్ తదితర సమస్యలను సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అదేవిదంగా గత 25 రోజులుగా కెజిబివి అధ్యాపకులు సమ్మె చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ తానని ఆయన హామీ ఇచ్చారు.ఇటీవల ప్రభుత్వం పెంచిన కాస్మోటిక్స్ చార్జీలు కెజిబివీకి రావడంలేదని తెలపగా, అందేలా చేస్తామని అన్నారు. కెజిబివిలో విద్యార్ధినిలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదింటికి వరం

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**డిండి, జనవరి 3, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాల పాలిట వరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం దేవరకొండ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు సంబందించిన 149 మంది బాధితులకు మంజూరైన 52,53,500 రూపాయల విలువ గల సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే బాలునాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక



సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దొంతినేని వెంకటేశ్వర్ రావు, సింగజోగి పోషాలు, పోలం లక్ష్మణ్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, మాధమోని రాములు, అంగోతు తేజు పాల్గొన్నారు..

## డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త** మండలంలోని ఐటిపాముల గ్రామ పరిధిలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల పనులను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పేదలకు అందించేందుకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను మొదలు పెట్టారని కాని ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడంతో అట్టి నిర్మాణాలలో చెట్లు మొలవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. నాణ్యత పాటించకపోవడంతో పిల్లర్లు వంగిపోవడం స్లాబులు కృంగిపోవడం జరిగిందన్నారు. సరైన ప్రణాళిక లేకుండా నిర్మించడంతో చుట్టూ నీరు చేరి లోతట్టు ప్రాంతంగా మారిందన్నారు. వందమంది లబ్ధిదారులకు ఇల్లు నిర్మించే లక్ష్యంతో పనులు ప్రారంభించారని కానీ 32 ఫ్లాట్ల నిర్మాణం చేపట్టారని అవి కూడా అసంపూర్తిగా నిర్మించడంతో నిరుపయోగం అయ్యాయని అన్నారు. 95 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు వృధాగా మారాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే నిధులను మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి మౌళిక వసతులు కల్పించి అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు గంజి మురళీధర్, ఇటికాల సురేందర్, చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రచారి, ఊట్కూరు శ్రీను, జాల ఆంజనేయులు ఉన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

*నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్తన*

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మండలం లోని రత్నవరం గ్రామంలో శుక్రవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయినులకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి మాట్లాడుతూ మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలని, దళిత బహుజన ఉద్ధరణ కొరకు వారి అభివృద్ధికి చదువు ఒక్కటే మార్గమని భావించి ప్రయాణం కొనసాగించే క్రమంలో అనేక తీరని అవమానాలు ఎదురైనప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగిన దీశాలి సావిత్రిబాయి పూలేఅని ఆమె అన్నారు. సావిత్రిబాయి పూలే చూపించిన సమాన ధైర్య సాహసాలలు బాల బాలికలు ఆదర్శంగా తీసుకొని అకుంఠిత దీక్షతో విద్యను అభ్యసించి లుగా ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



ప్రిన్సిపల్ విజయ నాయక్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ వాణి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయినులు విద్యార్థులు, నాయకులు పొలంపల్లి వెంకటేశ్వర్లు, కాసాని శ్రీనివాస్, కూరాకుల కృష్ణమూర్తి, గుజ్జా కోటయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీధర్, జానీ పాషా, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తొలి మహిళ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి

*నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్ 3*



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మొదటి మహిళ ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిడెంట్ బోనగిరి రమేష్ ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాటా ్లడుతూ మొదటిసారి మహిళలకు విద్యను నేర్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఆధునిక తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిన గొప్ప యోధురాలని కొనియాడారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సంజయ్ కుమార్,సెక్రెటరీ లు మధు, లింగయ్య,రామలింగయ్య,రజియా బేగం,అఫ్జల్,కోటేశ్వరరావు, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కిడ్స్ పాఠశాలలో సావిత్రిబాయి పూలె జయంతి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:** హాలియా న్యూ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనాది శ్రీలత సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, మహిళ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. మహిళ లు అక్షరాసు లైనప్పుడే సమాజ రుగ్మతలు నిర్మూలించవచ్చునని భావించి దేశంలో మొట్టమొదటి సారిగా బాలిక ఉన్నత పాఠశాలను ప్రారంభించడం జరిగింద న్నారు. ఆమె జీవితం నేటి మహిళా లోకానికి ఆదర్శమన్నారు. సావిత్రి బాయి జన్మదిన పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలి

...ఆర్ అండ్ బి అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు,జనవరి3,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలో ఈ నాలుగు సంవత్సరాలలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం టెంటర్ ప్రాసెస్‌లో ఎన్ని రోడ్లు ఉన్నాయి, పనులు జరుగుతున్న రోడ్లు సంఖ్య ఎంత ,భవిష్యత్తులో ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాల్సిన రోడ్ల వివరాలు,నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ప్రజలకు రోడ్డు భద్రత చాలా ముఖ్యమని సూచిస్తూ అధికారులతో మాట్లాడి రోడ్డు భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్డు



నిరామణాలు జరగాలని,మునుగోడు నియోజకవర్గంలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నల్లగొండ ఆర్‌అండ్ బి ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు,ఈఈ శ్రీధర్‌రెడ్డి,డిఈ సుధాకర్‌రెడ్డి, మునుగోడు ఏఈ శిరీష్,నాంపల్లి ఏఈ వికాస్‌లు పాల్గొన్నారు.




## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

..బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మురళి

**చింతపల్లి,జనవరి3,ప్రభాతవార్త:** మహిళల చదువు,అభ్యన్నతికోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వింజమూరు గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యను బోధిస్తున్న మహిళా ఉపాద్యాయు రాళ్లను శాలువాతో ఘనంగా సన్మానించారు.మహాత్మా జ్యోతిరావు పూలే ,మహాత్మా సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు మురళి మాట్లాడుతూ భారతదేశానికి తొలి మహిళా ఉపాద్యాయురాలిగా పేరు గడించారన్నారు.19వ శతాబ్దపు ఆనాటి అజ్ఞానపు



చీకట్లను చీల్చుతూ బానిస సంకెళ్లను తెంచి సమాజంలో మహిళలకు, వితంతువులకు, బాలికలకు అణగారిన వర్గాలకు విద్యను,గౌరవాన్ని సాధించిన విదుషీమణి సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఆమె జన్మదినాన్ని మహిళా దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కళాకారుడు ఆరెంకటి జగన్,గ్రామ యువ నాయకులు కొప్పుల దయానంద్,పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయుల బృందం, మహిళా ఉపాద్యాయురాలు రెహనాబేగం, లక్ష్మీకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ మ్యానక్ సైన్స్‌ఫేర్‌లో మరియానికేతన్ విద్యార్థుల ప్రతిభ

...అభినందించిన కలెక్టర్



**చండూరు,జనవరి3,ప్రభాతవార్త:** నల్లగొండలోని డాన్‌బోస్కో కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఇన్‌స్పైర్ మ్యానక్ సైన్స్ ఫేర్‌లో ప్రతిభ కనబరిచిన మరియానికేతన్ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,డిఈవో భిక్షపతి,మరియానికేతన్ కరస్పాండెంట్ బాలశౌరి ముత్తు,ప్రిన్సిపాల్ కల్పనా సిస్టర్,ఉపాద్యాయులుబోడ లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి సేవలాంటిది

..వైద్య సిబ్బంది కమిట్‌మెంట్‌తో పని చేయాలి

**70 లక్షల వ్యయంతో మర్రిగూడెంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం**

...సమీప గ్రామాల పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

...డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలి

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి




**మర్రిగూడ,జనవరి3,ప్రభాతవార్త:** ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని పేషెంట్లు వినియోగించుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మర్రిగూడ 30 పడకల ఆసుపత్రిలో 70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు.



కిడ్నీ పేషెంట్లకు ఈ డయాలసిస్ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.మర్రిగూడ మండల సమీప గ్రామాల కిడ్నీ పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.పేషెంట్ల తాకిడిని బట్టి 24 గంటలు డయాలసిస్ సేవలు అందించాలని,వైద్య వృత్తి సేవ లాంటిదని, వైద్య సిబ్బంది కమిట్‌మెంట్‌తో పని చేయాలని కోరారు. గ్రామాల వారిగా కిడ్నీ పేషెంట్ల జాబితా తీసుకొని రెగ్యులర్‌గా వారికి వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎంహెచ్‌వో పుట్ట మధు,డిసిహెచ్ డా.మాతృ,మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శంకర్ నాయక్,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,కళ్లెం జైపాల్‌రెడ్డి, మాజి పాల్వాయి అనిల్‌రెడ్డి,మాజి సర్పంచ్ నీలిమ చంద్రశేఖర్, మాజి జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి,మేతరి యాదయ్య, వెంకటపేట బాలయ్య, జగన్‌మోహన్‌రెడ్డి వజ్రమ్మ,పులిమామిడి నరసింహారెడ్డి, రేణ/క వెంకన్నగౌడ్,స్థానిక మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చింతపల్లి,జనవరి3,ప్రభాతవార్త:**




మండలవ్యాప్తంగా శుక్రవారం దేశ మొదటి మహిళా ఉపాద్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత అయిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ఘనంగా జరుపుకున్నారు.మహిళా ఉపాద్యాయు లను శాలువాతో ఘనంగా సన్మానించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ,ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో డాక్టర్లు సమయపాలన పాటించాలి

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

...నాంపల్లి పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మారుస్తా

**నాంపల్లి,జనవరి3,ప్రభాతవార్త:** నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు సమయపాలన పాటించా లని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని పిహెచ సిని శుక్రవారం ఎమ్మెల్యే తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ



ఆసుపత్రిలో సరైన చికిత్స అందితే ప్రజలుప్రైవేటు డాక్టర్లను ఆశ్రయించరని, డాక్టర్‌లు సమయ పాలన పాటించాలని,విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చ రించారు. ప్రాథమిక చికిత్స అందక అనేక మంది మృత్యువాత పడుతు న్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు కోట్ల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తుందని,దానికి దృష్టిలో ఉంచుకుని సిబ్బంది, డాక్టర్లు అందు బాటులో ఉండి రోగులకు చికిత్స అందించాలని పిహెచ్‌సి సిబ్బందిని ఆదే శించారు. రోజురోజుకూ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నాంపల్లి పిహెచ్‌సిని సిహెచ్‌సి సెంటర్‌గా మారుస్తామని ,ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అదేవిదంగా ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు,పలువురు నేతలు ఉన్నారు.

# మహిళా అద్యాపకులను సన్మానించిన ఎమ్మెల్యే

**నాంపల్లి,జనవరి3,ప్రభాతవార్త:** ఆదర్శ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం నాంపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలలను సందర్శించారు.పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాలలోని మహిళా అధ్యాపకులను ఎమ్మెల్యే సన్మానం చేశారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సంఖ్య ,హాస్టల్‌లో విద్యర్థులు ఎంతమంది ఉంటున్నారనే విషయాలపై ఆరా తీశారు.ఆదర్శ పాఠశాలలో కిచెన్,డైనింగ్ హాల్ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే వాటిని మంజూరు చేయించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.భారతదేశపు తొలి మహిళా ఉపాద్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాద్యాయురాళ్లను సన్మానించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని ,తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని,తల్లిదండ్రులకు,ఈ ప్రాంతానికి పేరు తీసుకురావాలని సూచించారు.






# పంపిణీ చేస్తారా..స్వాధీన పరుచుకోమంటారా..?

## వృధాగా పడి ఉన్న ఇళ్ళను పరిశీలించిన తుమ్మల

*నార్కట్‌పల్లి, జనవరి 3 ప్రభాతవార్త*

కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పేదలను గుర్తించి ప్రభుత్వ నిబంధన మేరకు కేటాయిస్తారా లేక సిపిఐఎం ఆధ్వర్యంలో స్వాధీనపరుచుకుని పేదలకు పంచాలా అని ప్రశ్నించారు సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం సిపిఐఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలనలో భాగంగా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల, ఔరవాణి గ్రామాల్లో నిర్మాణం చేపట్టి వధాగా పడి ఉన్న ఇండ్లను సిపిఐ(ఎం) బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 750 లక్షల రూపాయలతో నిర్మించిన 150 ఇండ్లను బ్రాహ్మణ వెల్లెంల లో 4 కోట్ల రూపాయలతో ఔరవాణిలో నిర్మించి 80 ఇండ్లను గత రెండు సంవత్సరాలుగా వృధాగా అసాంఘీక కార్యకాలాపాలకు వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో ఇప్పటి వరకు 4 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని , ఆరు నియోకవర్గాల్లో 22 వేల గృహాల చొప్పున పంపిణీ చేస్తే ఎన్ని సంవత్సరాలకు ఇళ్ళ పంపిణీ పూర్తి కావాలని



ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మాజి మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి. మండల కమిటి సభ్యులు దండు రవి, సోమనబోయిన సైదులు. కల్లూరి కంట్ల మహేవ్వరం, ముప్పిడి సత్యం, నాగాచారి, దామెర నరసింహ, మైల రామలింగం, ముప్పిడి లింగయ్య, వెంకటయ్య ఆయా గ్రామాల బాధితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం, ప్రేక్షకులు ఆదరించి ప్రోత్సహించాలి

*నార్కట్‌పల్లి, జనవరి 3 ప్రభాతవార్త*



సినీ రంగంలో చిన్న చిన్న నిర్మాతలను, సినిమాలను అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు సినీ ప్రేమికులు, ప్రేక్షకులు ప్రోత్సహించి ఆదరించాలని "చేతిలో చెయ్యేసి చెప్పు బావ" సినిమా నిర్మాత రేగట్టె లింగారెడ్డి, మ్యూజిక్,లిరిక్స్ బండారు దానయ్య కోరారు.శుక్రవారం చిత్రం విడుదల సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పల్లెటూర్లు అయిన చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం గ్రామాలకు చెందిన నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్ల కృషికి ఫలితంగా శ్రీ రామలింగేశ్వర ఆర్ట్స్ బ్యానర్‌పై ఆదిత్య ఓం, రోహిణిలు హీరో హీరోయిన్లుగా , చలపతి రాజు విలన్‌గా, పోసాని కృష్ణ మురళి, సుమన్ రాహుల్, విలక్షణ నటుడు జయప్రకాశ్ రెడ్డి చివరి సినిమాగా నటించిన " చేతిలో చేయ్యేసి చెప్పు బావా" సినిమాను పూర్తి చేసి నేడు విడుదల చేశామని తెలిపడానికి హర్షం వ్యక్_ం చేస్తున్నామని అన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లోని 100 ధియేటర్లలో ఈ సినిమాను విడుదల చేశామని అన్నారు.కుటుంబ కథా నేపథ్యంలో, ప్రేమ కధలతో ప్రేకక్షులను ఆలరిస్తుందని ఆశిస్తున్నామని, చిన్న నిర్మాతలుగా నిర్మించిన ఈ సినిమాను విజయవంతం చేయాలని కోరారు.రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో సినిమా అందరి ఆదరాభిమానాలను చూరగొంటుందని ఆశాబావాన్ని వ్యక్తం చేస్తూ ప్రేక్షకులు తమను ఆదరించాలని కోరారు.

# వల్లాల ఆదర్శ పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

*శాలిగౌరారం ప్రభాతవార్త జనవరి 3*



శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సావిత్రి భాయి పూలే జయంతిని, రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినిలందరిని సన్మానించి, గౌరవించారు, ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే చిత్ర పటాన్ని చిత్తలూరి సత్యనారాయణ. పాఠశాలకు బహుకరించి పూలమాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి మరియు మహిళా విద్యా సాధికారిత కోసం ఎన్నో త్యాగాలు చేసిన సావిత్రి భాయి పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ఈనాటి సమాజం ముందుకు సాగాలని హితవుపలికారు,ఈ కార్యక్రమంలో ఈరోజు పాఠశాల ఇంచార్జీ సంధ్యారాణి మరియు కుక్కడపు శ్రీనివాసు,సంపత్ కుమార్, దామెర్ల కృష్ణయ్య, కేతేపల్లి శ్రీను, శ్రీరాములు, సంగీత, సంధ్య, అనురాధ, సృజన, స్వప్న, మల్లేష్, ఆంజనేయులు, యూనుస్, రవి,సహన, సరస్వతి,రాధ, సువర్ణ, పావని, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 3*




నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో పాల్గొన్ని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి, అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన., నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పన్నాల రాఘవరెడ్డి వెంకన్న గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ లింగాల వెంకన్న వీరు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పాల్గొన్న గాజుల సుకన్య

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 3*



నకిరేకల్ పట్టణంలోని 4వ వార్డులో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కృష్ణవేణి హైస్కూల్ లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్ని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన..గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్.తదితరులు పాల్గొన్నారు

# దేశ మొదటి సంఘ సంస్కర్త సావిత్రిబాయి

*నార్కట్‌పల్లి, జనవరి 3 ప్రభాతవార్త*

భారత దేశంలో అణగారిన వర్గాల మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు ఉపాధ్యాయులు. శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధాయినీ ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు అలంకరించి నివాళులు అర్పించారు.ఆమె జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయినీ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మహిళలను విద్యావంతులను చేయడానికి వారు పడిన కష్టాలను విద్యార్థులకు వివరించి జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయసాధనకు కృషి చేయాలని, సమజమాజ నిర్మాణినికి తోడ్పడాలని సూచించారు.అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయినులను ఘణంగా సత్కరించి వారికి శుభా కాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిన ఉపాధ్యా యులు ప్రేమకుమారి, నర్మద, భారతి, శోభారాణి, చంద్రకళ, అనిత, రాజ్యలక్ష్మి, విమల, శంకరయ్య, కృష్ణ, జలంధరాచారి, శ్రీనివాస్, జాని పాషా, చరణ్,విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటమ్మకు జిల్లా ఉత్తమ మహిళా రైతు పురస్కారం

## మంత్రి సీతక్క చేతుల మీదుగా పురస్కారం అందుకున్న వెంకటమ్మ

**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రైతు పోలగోని వెంకటమ్మ జిల్లా ఉత్తమ మహిళా రైతు పురస్కారం అందు కున్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవ కమిటీ, బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ రాష్ట్రం సంయుక్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న ఉత్తమ మహిళలకు పురస్కారాలు ప్రకటించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో శుక్రవారం నిర్వహించిన



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉత్తమ మహిళా రైతు పురస్కారాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. సుమారు 32ఏళ్ల నుండి వ్యవసాయ రంగంలో రాణిస్తున్న వెంకటమ్మ ఉత్తమ మహిళా రైతు పురస్కారం అందుకోవడం పట్ల ఆగ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జన్మదిన వేడుకలు

*చిలుకూరు జనవరి 3 ప్రభాత వార్త*



మండల కేంద్రంలోని సాయి గ్రామర్ పాఠశాలలో గురువారం సావిత్రిబాయి పూలే 194వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గని ఆంజనేయులు ఉమా దీప్తి నిర్మల అనూష విద్యార్థులు పాల్గొన్నారు

# 25వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె

### సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని

### నల్గొండ కలెక్టరేట్ ముందు డిమాండ్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** జనవరి 3సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ కలక్టరేట్ ముందు 25వ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ రోజు ఆధునిక భారత దేశ తొలి ఉపాధ్యాయులు సావిత్రి భాయి ఫూలే జన్మదినం సందర్భంగా తన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మొలిగురి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా దినోత్సవం సందర్భంగా మా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి తక్షణమే డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులా రెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత, ఇటికాల రమేష్,సాయిలు , ఉపాధ్య క్షులు




వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంక టేశ్వర్లు, ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమోళి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే

### ఎమ్మార్పీఎస్ టిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు



**దేవరకొండ, జనవరి 03, ప్రభాతవార్త:** ఎటువంటి ప్రతిఫలం ఆశించక నిజాయితీ నిస్వార్థ సేవలతో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సాహస వీరనారీమని సావిత్రిబాయి పూలే అని ఎమ్మార్పీఎస్ టీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు అన్నారు. శుక్రవారం పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో తన దగ్గరే చదవడం, రాయడం నేర్చుకొని, భర్త ఆశయాల సాధన కోసం ఆయనతో కలిసి నడిచింది అన్నారు. మహిళలకు చదువుతోనే సాధికారత సాధ్యమని భావించి, అజ్ఞాన అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న మహిళలకు ముఖ్యంగా వెనుకబడిన క్రింది కులాల బాలికలకు విద్యను అందించడం కోసం తను కూడా పట్టుదలగా చదివి, మహిళల కోసం పాఠశాలను ప్రారంభించింది అని తెలిపారు. విద్యా, విజ్ఞానం, స్వేచ్ఛ స్వాతంత్రాలను శ్రీ జాతికి ప్రసాదించిందని చెప్పారు. అందరూ వ్యతిరేకించిన చదువు పైన పట్టుదల మరింత పెరిగి మహిళలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆమె జీవితం నేటి మహిళ లోకానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్, నాయకులు దర్శనం శివ, తరి గోవర్ధన్, చాట్ల ప్రశాంత్, కుక్కల మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:*






ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా పోలీసులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. శుక్రవారం హాలియా పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని, సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతుల గురించి ఎస్ ఐ ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.యస్.పి రాజశేఖర రాజు, హాలియ సి.ఐ జనార్ధన్, హాలీయ యస్.ఐ సతీష్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మహిళ సాధికారత కోసం కృషి చేసిన సావిత్రి భాయి పూలే..

*కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 194 వ జయంతి కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, మునుకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ గడుసు సుధీర్ రెడ్డి , టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లోజు వెంకటాచారి, పిన్నపురెడ్డి మధురెడ్డి, తండు గిరిబాబు, వనం రాంబాబు, కత్తుల వెంకన్న, సతీష్, శంకర్, సంజయ్, అభిరామ్ జగదీష్, వెంకట్, సుధాకర్, రాజు, అశోక్, చోల్లేటి చారి, పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్ ఇలా త్రిపాటి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 3*



సావిత్రిబాయి పూలే జయంతి, మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నల్గొండ జిల్లా కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ కార్యాలయ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ మోతిలాల్ వివిధ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, జనవరి03, ప్రభాత వార్త:** అనారోగ్యాల పాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిదని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 149 మంది లబ్ధిదారులకు రూ. 52,53,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులు అందజేసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని చెప్పారు. రానున్న రోజుల్లో గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నేరేడు గొమ్ము మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా మంజూరైన చెక్కులను పంపించేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డితో కలిసి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. వారి వెంట మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అక్షర బాటలు వేసిన సావిత్రి భాయి పూలే:

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి.

*ఆత్మకూరు(ఎం) జనవరి 3 ప్రభాతవార్త:*

చదువుతో అజ్ఞానాన్ని తొలగించాలని, దేశంలోని ఆడబిడ్డలందరికీ విద్య ఆవశ్యకతను చాటి చెప్పి అక్షరా బాటలు వేసిన సావిత్రిబాయి పూలే సేవలు వెలకట్టలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ తొలి పంతులమ్మ, స్త్రీ,పురుష లింగ వివక్షతను వ్యతిరే కించి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి పాటుపడిన మహోన్నతురాలు సావిత్రి భాయి పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,బీసీ సెల్ మండల అద్యక్షులు కట్టేకోల హన్మంత్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్,నాయకులు మామిడి మోహన్ రెడ్డి, బొంత అంజయ్య,ముద్దసాని మల్లయ్య, సుదాగాని శ్రీనివాస్,ముద్దసాని శ్రీనివాస్,ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు చిత్తర్ల అనిల్, ఎన్.ఎస్. యు.ఐ జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో పూలే జయంతి వేడుకలు: మండలంలోని పల్లెర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతినీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే సావిత్రిబాయి పూలే చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి కూరెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామోదర్, ప్రాథమిక పాఠశాల పల్లెర్ల ప్రధానోపాధ్యాయులు వి. సోమయ్య, ఉపాధ్యాయులు మోహన్,వేణు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## బెల్లం టీ తో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

### ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట,జనవరి 3 ప్రభాతవార్త:*

బెల్లం టి తాగడం వల్ల రోగ నిరోధక శక్తితో పాటు శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు రామన్నపేట మండల కేంద్రంలో లక్ష్మా రెడ్డి ఏర్పాటు చేసిన బెల్లం టీ స్టాల్ ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బెల్లం టి వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుందని ,సాధారణ టీతో పోలిస్తే బెల్లం టీ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. బెల్లం టి వల్ల గ్యాస్ ఉబ్బరం పూర్తిగా తగ్గిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న వెంకటేష్, ఆకవరపు మధుబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్,గుత్తా నర్సి రెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్,జెల్ల వెంకటేష్,మదూరు జ్యోతి, బత్తుల కృష్ణ, వనం చంద్రశేఖర్,కక్కిరేణి విజయ్,గంపల రామచంద్రారెడ్డి, రామిని రమేష్, నల్ల వెంకటరెడ్డి, కోట సుధాకర్,ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, బత్తుల నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*రామన్నపేట, జనవరి 3 ప్రభాతవార్త*

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ కాణం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 180 సంవత్సరాల క్రితమే మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం రత్నమంజుల డాక్టర్ లక్ష్మీ నీలిమ డాక్టర్ జెసి బాబు డాక్టర్ జి సునీత డాక్టర్ కృష్ణ కౌండిన్య సిహెచ్ వెంకట్ గౌడ్ ఎం అనిత పి బ్రహ్మం ఎం రవీందర్ రాచమల్ల శ్రీను నరేష్ అమరేందర్ ప్రశాంత్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కక్కిరేణి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని తెలుగు మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు ఉపాధ్యాయులు రాజన్ బాబు రమేష్ భద్రయ్య శేఖర్ రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## పిఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*గుండాల, జనవరి 3 ప్రభాతవార్త*

ండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంధం చంద్రకళలు శుక్రవారం ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర పిఆర్టియు యూనియన్ ఆశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సంబంధించిన క్యాలెండర్ ను మండల కేంద్రంలో ప్రారంభించుకుంటున్నామని, యూనియన్ ఆశయాలకు కట్టుబడి పని చేస్తూ యూనియన్ ఐక్యత దోహద పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం. నర్సి రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ గుండాల మండల అధ్యక్షులు జంపాల రాజు, ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు , మండల కార్యదర్శి కూరెల్ల రవి, జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణయ్య , జిల్లా కార్యదర్శి కొండబోయిన శ్రీను , గౌరవ ప్రాధమిక సభ్యులు ఎల్ ఎఫ్ ఎం హెచ్ ఎం లు విద్యావతి, నిజాం, వెంకన్న ,సునీల్, కృష్ణ, వేణు, మచ్చగిరి ,సుచరిత, స్వప్నలత, ప్రియాంక, సావిత్రి, మోనిక , గుండాల కాంప్లెక్స్ హెచ్ఎం రామకృష్ణ పాల్గొన్నారు






## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్రస్థాయి బృందం

*బీబీనగర్ జనవరి 3, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్రస్థాయి వైద్య బృందం సందర్శించారు. అసంక్రమిత వ్యాధుల నివారణ




కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించుటకుగాను రాష్ట్రస్థాయి బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శనలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన కొందరు రోగులను స్వయంగా పరీక్షించి వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కీర్తి, ఇన్చార్జి పిఓ ఎన్సీడీ డాక్టర్ వీణ డాక్టర్, డిప్యూటీ డిఎంహెచ్వో శిల్పిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ , సూపర్వైజర్లు నాగజ్యోతి, అరుణ నర్సింగ్ ఆఫీసర్లు రాణి, కరుణ ఫార్మసిస్ట్ సరిత, ల్యాబ్ టెక్నీషియన్ నరసయ్య, ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవ కరపత్రాల ఆవిష్కర ణ

*బీబీనగర్ జనవరి 3, ప్రభాతవార్త:*

మండలంలోని గూడూరు టోల్ ప్లాజా లో శుక్రవారం జాతీయ రహదారి



భద్రత మాసోత్సవ 2025 కరపత్రాలను ఆవిష్కరించారు. 36వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఆర్ ఇ కోటిలింగం, టోల్ ప్లాజా పీహెచ్ తేజోనిది, హెచ్ ఓ యు శ్రీనివాస్, టోల్ ప్లాజా మేనేజర్ సుధీర్, రూట్ మేనేజర్ రాకేష్, అనిల్, వివేక్, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చింతల

*భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త :*

నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని శుక్రవారం రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా సావిత్రిపూలే జయంతి వేడుకలు

### -సావిత్రిబాయిపూలేను అదర్శంగా తీసుకోవాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త*



భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, చదువుల తల్లి, రచయిత్రి సావిత్రిపూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)మాట్లాడుతూ సావిత్రిబాయిపూలేను అదర్శంగా తీసుకోవాలని, సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు పూలే దంపతులు సమాజంలో విద్య ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి చదువునుఅందించాలన్నారు. గ్రామాల్లో పాఠశాలలను తెరిచి మహిళలకు విద్యనందించిన మహనీయులన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కౌన్సిలర్‌ముదిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా ప్రదానకార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, నాయకులు గుండు నరేందర్, గాలం వెంకన్నయాదవ్, కందుల నర్సింహ్మారెడ్డి, ఏడుకొండలు, సారెడ్డి శంకర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగామిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి అనంతరం అమెచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, కార్యాలయపర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్, ఎపిఓ కళావతి, సీనియర్ అసిస్టెంట్ జమాల్‌పాషా, జూనియర్ అసిస్టెంట్లు ఫేరోజ్, పోశయ్యా, సిబ్బంది



నాగేంద్రచారి, పృద్ధీ, మణి, టెక్నికల్ టిఎలు అధికారులు రాజేశ్వరి, రేణుక, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే 194వ జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించిఅమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శిరీష, ఉపాధ్యాయులుగుడిపాటి కోటయ్యయాదవ్‌లు మాట్లాడుతూ అగ్రవర్ణ అధిపత్య బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా వెనకబడిన, శుద్ర, నిరాశ్రయ, నిరుద్ధ జాతుల చైతన్యం కోసం మొట్ట మొదటి బాలికపాఠశాలలను ఏర్పాటు చేసి సమాజాన్ని సంస్కరించడం కోసం వితంతు పునర్వివాహాలను జరిపించి, వితంతు మహిళలు స్వశక్తి మీదబ్రతికేలాగా వారికి శిక్షణ ఇచ్చారన్నారు. . ఈ కార్యక్రమంలో నాయకులు ముండ్లగిరి కాంతయ్య, పెరుమళ్ల ధనమ్మ, తుళ్ల ఉమ, సామాజిక నాయకులు సమా కోటయ్య, వెంకటయ్య, అనేపాక బిక్షం, అనంద్, ఎలీషారావు, ఉబ్బని రవితో పాటు అల్ఇండియా ఫార్వర్డ్ నాయకులు పరంగి రాము తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా డాక్టర్ బిఅర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్ అధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్, నాగయ్య, సురేందర్, కిరణ్‌కుమార్, సురేష్, దైద శ్రీకాంత్, గోపి, సందీప్, కొండల్, శరత్‌కుమార్, అవినాష్, షేక్ రూహిద్, రాజీవ్, రాజు, విజయ్, గాలిబ్, మనీ, షేక్ అజ్జు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా బిసి రాజ్యాధికార సమితిఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి అధ్వర్యంలో వేడుకలు నిర్వహించి అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, వెంకటేశ్వర్లు, బంటు దుర్గయ్య, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం వ్యాపారి నర్సింహ్మారావుపై పీడి యాక్ట్ కేసు నమోదు

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త*

గత కొన్నేళ్లుగా తెలంగాణ ప్రాంతానికి చెందిన రేషన్ బియ్యాన్ని ఏపికి తరలిస్తూ..ప్రభుత్వ ఖజానాను నష్టపరుస్తున్న ఏపిలోనిదాచేపల్లికి చెందిన రేషన్ బియ్యం వ్యాపారి మందపాటి నర్సింహ్మారావుపై ఇప్పటికే రౌడీషీట్ ఓపెన్ చేయగా అతనిపై పీడి యాక్ట్ కేసునమోదు చేసి శుక్రవారం చంచల్‌గూడ జైలుకు తరలించినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు తెలిపారు. 2015 నుండి సదరు నర్సింహ్మారావుమిర్యాలగూడ ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి..అతను ఏర్పాటు చేసుక్తున్న వ్యక్తుల ద్వారా ాత్రివేళల్లో భారీమొత్తంలో రేషన్ అక్రమ రవాణాకు పాల్పడినట్లు చెప్పారు. ఇతనిపై వాడపల్లి సహా మిర్యాలగూడ సబ్ డివిజన్‌లోని పోలీస్‌స్టేషన్లో కేసులునమోదయ్యాయన్నారు. ఎవరికీ చిక్కకుండా ఇన్నాళ్లుగా వ్యాపారం చేస్తున్న నర్సింహ్మారావును గతేడాది నవంబర్ 17న వాడపల్లి, మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారని, సుమారు 19 రోజుల పాటు జైల్లో ఉండి బెయిల్‌పై విడుదలయ్యాకసైతం



పీడిఎస్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న నేపథ్య ంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అదేశాల మేరకు అతనిపై పీడి యాక్ట్ నమోదు చేసి చంచల్‌గూడకు పం పినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేసినా..సహకరించిన కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. అయన వెంట మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబులున్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

*మిర్యాలగూడ. జనవరి 3 ప్రభాతవార్త*

మహిళలు చదువుకున్నప్పుడే అభివృద్ధి జరుగుతుందని భావించి మొట్టమొదటి గా పాఠశాల ఏర్పాటు చేశారని అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమా లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అందరికీ విద్య అందించాలని విశేష కృషి చేశారని. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మోనిక ఉపాధ్యాయులు నసీమునిసా బేగం, శారదలను ఎస్సై సన్మానం చేయగా ఎస్ఐ శేఖర్ ను పాఠశాల ఉపాధ్యా బృందం సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేణుక, హెల్పర్ గిరిజ, పోలీస్ సిబ్బంది అంజి ప్రవీణ్ కుమార్ తో బొల్లంపల్లి చిన్ని మహారాజు, కళ్యాణ్, సైదులు, నాగరాజు, మధు, ప్రశాంత్, జానయ్య, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు



## మండల కేంద్రంలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

*మాడుగులపల్లి, జనవరి 03 ప్రభాత వార్త:*

మాడుగులపల్లి మండలంలోని, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో పీఆర్‌టీయూ టీఎస్ మాడ్గులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నన్నూరు నాగిరెడ్డి హాజరయ్యారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరైన జిల్లా, మండల పీఆర్‌టీయూ టీఎస్ నాయకులకు, ప్రాధమిక సభ్యులకు పిఆర్‌టీయు టీఏస్ మాడుగులపల్లి మండల శాఖ తరపున తెలిపిన ఈ కార్యక్రమానికి మద్దిరాల నిరంజన్ రెడ్డి, సయ్యద్ రవుఫ్ లు, ఈ సందర్భంగా పిఆర్‌టీయు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నన్నూరు నాగి రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలపై వారికి రావాల్సి న, డిఏల విషయంలో ప్రభుత్వం పై పోరాటం చేసే ఉపాధ్యాయుల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం లో పి ఆర్ టీ యు ముందుండి పోరాడుతుందని తెలిపారు.






## ప్రమాదాల నివారణకు రోడ్డు నిబంధనలు పాటించాలి

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్

*మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త*




ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మిర్యాలగూడ ఎంవిఐ వీరస్వామితో కలిసి పోస్టర్లను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డు భద్రత సామాజిక బ్యాధత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు జనవరి నెలలో రవాణాశాఖ తరుపున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, వాహనదారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహశీల్థార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త*

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామానికి చెందినబిల్లా కృష్ణమూర్తి(70) ఈనెల 2న నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి వెంట వస్తుండగా మిర్యాలగూడకు చెందిన నగేష్ వాహనంవేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన కృష్ణమూర్తిని చికిత్స నిమిత్తం నల్లగొండకు తరలించగా చికిత్స పొందుతూమృతి చెందాడు. మృతుని భార్య మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపి రఘువీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింతకాయల సురేష్ యాదవ్

*మాడుగులపల్లి, జనవరి 03 ప్రభాత వార్త :*



యువ నాయకుడు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డిని, ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింతకాయల సురేష్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలు కలిగి వారి వారి రంగాలలో అభివృద్ధి ని సాధించాలని రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను, రుణమాఫీ మహిళలకు ఫ్రీ బస్సు, ఉచిత కరెంటు, మహిళలకు 500లకే గ్యాస్ వంటి పథకాలను, అభివృద్ధిని, ప్రజలలోకి తీసుకుపోయి, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకై కృషి చేయాలనీ, అందుకు మండల కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలనీ తెలిపారు. రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గొప్ప సాంఘీక సంస్కర్త,మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలె

*మాడుగులపల్లి, జనవరి 03 ప్రభాత వార్త :*

సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, ఘనంగా నివాళులు అర్పించారు, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి. మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యంం అని నినదించారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి. తాను అనుకున్న లక్ష్యం సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారు. . ఈ కార్యక్రమంలో సీసీ నాగయ్య, ఎస్సిఆర్‌పి నాగలక్ష్మి, సి ఓ నాగమణి, విఓఏ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

*నాగారం జనవరి 3 ప్రభాతవార్త*

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని ఎస్ ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో డ్రగ్స్ సైబర్ నేరాల పై రోడ్డు ప్రమాదాల పై పోలీస్ కళాబృందం చే ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు పంపిన బ్లూ లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. అది సైబర్ నేరగాండ్ల పని అయి ఉండవచ్చని అన్నారు. లింకును ఓపెన్ చేసిన వెంటనే మీ పూర్తి సమాచారం వారి చేతులకు వెళ్ళిపోయి మీ అకౌంట్లో డబ్బులు మాయమయ్యే దుస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. యువకులు విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాల కు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబు కానిస్టేబుల్స్ శ్రీనివాస్ రాము హోంగార్డ్ వీరన్న పోలీస్ కళాబృందం కళాకారులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ తొలిఉపాధ్యాయురాలుగా మహిళలు చదువుకుంటేనే ఆ ఇంటికి వెలుగు అని చాటిన ధీశాలి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

*మద్దిరాల జనవరి 3 :ప్రభాత వార్త :*

దేశ తొలి ఉపాధ్యాయురాలుగా మహిళలు చదువుకుంటేనే ఇంటికి వెలుగు అని చాటిన దిశాలి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సావిత్రిబాయి జ్యోతిరావు పూలే 194వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు లను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంట్లను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విద్య అభ్యున్నతికి ఎంతో తోడ్పడిందని మహిళా తొలి ఉపాధ్యాయురాలని శ్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిందని కులవ్యవస్థను విడనాడాలని పోరాటాలు చేసిందని ఆమె ఒక శ్రీ శక్తి అని ఆమెకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి జనవరి మూడవ రోజును ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా కార్యక్రమాలు చేపట్టడం కోసం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు అనంతరం మండలంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సీఎం నీది చెక్కులను



బాధితులకు అందజేశారు మండల కేంద్రంలోని దండపల్లి ఉమేష్ కుమార్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు మరియు చెవిటి వెంకన్న యాదవ్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలా మల్లు యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు తుంగతుర్తిబ్లాక్ మహిళా పచ్చిపాల సుమతి వెంకన్న పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్ధా కృష్ణమూర్తి తాసిల్దార్అమీన్సింగ్ఎంపీడీవోసత్యనారాయణరెడ్డి ఇన్చార్జ్ ఎంఈఓ వెంకటనారాయణ గౌడ్, చామకూరి శ్రీనివాస్ అశోక్ రెడ్డి పాల బిందెల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

### రెవిన్యూ శాఖ లో 47 మందికి ఉద్యోగాలు

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

కలెక్టర్ తేజ స్ నందలాల్ పవార్ సమస్య లతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించినందుకు అభినందనలు తెలిపారు. రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని, కార్యాలయానికి సమయ పాలన పాటించాలని, ఎలాంటి అత్యాశ కి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటెండెంట్ పద్మారావు, సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

*.నూతనకల్.. జనవరి 3 ప్రభాతవార్త..*

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అలాంటప్పుడే విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయగలుగుతారని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరీ ని మండల విద్యాధికారి తో పాటు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కట్ల రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. సమాజంలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి ఎంతో గుర్తింపు ఉన్నదని ఆ గుర్తింపును ఉపాధ్యాయులు కాపాడుతూ ఇంకా ముందు కొనసాగాలని కోరారు లింగయ్య, పాల్గొని మాట్లాడుతూ డిటిఎఫ్ వృత్తినిబద్ధత, సామాజిక బాధ్యత తో పనిచేస్తూ పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానం కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందనీ అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇరుగు యాదగిరి, దామల్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి సిద్దిక్ పాష, మురళి, మంగు చంద్రశేఖర్ రెడ్డి, సౌనయ్య, దేవేందర్, అబ్రహం,

ఐ ఏ ఏ ఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ తుంగతుర్తి. జనవరి. 4. ప్రభాత వార్త ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐఏఎల్) మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐ ఏ ఎల్ క్యాలెండర్ ను ఆవిష్కరించి అనంతరంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 ఏసీఆర్ పిసి రద్దు చేయాలని న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కుంభం రణధీర్. ఐ ఏ ఎల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం. న్యాయవాదులు బి సతీష్ ప్రతాప్. మల్లెపాక రవికుమార్. వంగాల నాగరాజు. ఒర్సు రాజు. తాడూరి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త

## క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కి ఆహ్వానం

*.నాగారం జనవరి 3 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రంలో క్రాంతి యువజన సంఘం ఏర్పాటు చేసి 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించే ఉమ్మడి నల్లగొండ క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించేందుకు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ కు ఆహ్వానం అందజేసినట్లు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విక్రమ్ తెలిపారు. ఆయన వెంట ఉపేందర్ చంద్రశేఖర్ గిరి శివ తదితరులు ఉన్నారు.

## ఐ ఏ ఏ ఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ

*తుంగతుర్తి. జనవరి. 4. ప్రభాతవార్త*



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐఏఎల్) మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐ ఏ ఎల్ క్యాలెండర్ ను ఆవిష్కరించి అనంతరంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 ఏసీఆర్ పిసి రద్దు చేయాలని న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కుంభం రణధీర్. ఐ ఏ ఎల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం. న్యాయవాదులు బి సతీష్ ప్రతాప్. మల్లెపాక రవికుమార్. వంగాల నాగరాజు. ఒర్సు రాజు. తాడూరి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# భద్రత నియమాలపై అవగాహన కల్పించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు ప్రభుత్వ భద్రత మాసోత్సవం 2025 గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుండి 31 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసవోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించాలని కలెక్టర్ రవాణా అధికారులకు తెలిపారు. అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణ పై ప్రదర్శనలు నిర్వహించడం ,సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలని కలెక్టర్ తెలిపారు. . ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి, ఎంవీఐ జయప్రకాశ్ రెడ్డి, ఈ ఆదిత్య, డి బి ఐ ఆంజనేయులు, సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

## పల్లె పహాడ్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో డ్రోన్ సేవల వినియోగం

*తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం పి హెచ్ సి ఆధ్వర్యంలో గల పల్లె పహాడ్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో శుక్రవారం వైద్య సేవల నిమిత్తం డ్రోన్ సేవలను వినియోగించారు .ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నుండి టీబీ వ్యాధిగ్రస్తుల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం శాంపిల్స్ను బీబీనగర్ ఎయిమ్స్ కు డ్రోన్ ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్



శ్రీ వాత్సవ్, ఎంపీహెచ్ఏ ఫిమేల్ కరీంబి, ఆశా వర్కర్లు మంజుల, భాగ్యశ్రీ ,స్వరూప, విజయ పాల్గొన్నారు

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ శతాబ్దాలుగా విద్య అంధక అజ్ఞానంలో జీవిస్తున్న బాలికలకు విజ్ఞానాన్ని అందించడం కోసం ఆమె వేధింపులకు సైతం ఎదుర్కొని నిలిచిన మహిళ సావిత్రిబాయి పూలే అని



అన్నారు. మహిళల అభివృద్ధికి విద్య సాధనమని ఆమె అన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూదిపాల జ్యోతి, రాంబట్ల మాధురి, బీరవెల్లి హరిత, ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, దేసా శ్రీనివాస్ చారి, పెద్ది బిక్షమయ్య , పలుగుల సతీష్ కుమార్, చింతలపూడి విశ్వేశ్వరరావు, భాశెట్టి విష్ణు, బండి మధుకర్, రాజమైన అంబాజీ, మల్లం చంద్రమోళి, విద్యార్థులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్

*ఆలేరు జనవరి 3 ప్రభాతవార్త*

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నూతన వ్యాపార సముదాయ భవనాన్ని ప్రారంభించరు . అనంతరం పిఎసిఎస్ పాలకవర్గం చైర్మన్ అధ్యక్షతన శాలువాతో ఘనంగా సత్కరించారు. పలువురు రైతులకు డైరీ లోన్, షిప్ లోను చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఇప్పటికే నియోజకవర్గంలో 120 చెరువులను నింపినామని అన్నారు, ప్రజా ప్రభుత్వంలో రైతులకు 54 వేల కోట్ల లబ్ది జరిగిందని, సంక్రాంతి నుండి రైతు భరోసా వస్తుందన్నారు, సన్న వడ్లకు బోనస్ రైతులకు ఎకరానికి 12 లబ్ధి చేకూరిందని,వ్యవసాయ యాత్రికరణ పథకం పునరుద్ధరణ చేయడం జరిగింది అన్నారు. 15 రోజుల్లో 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ,వానకాలం సీజన్లో 8.84 లక్షల మంది రైతులు నుంచి 10.903 కోట్ల ధాన్యం కొనుగోలు చేసామన్నారు.సన్న వడ్లు 18,



78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 939 కోట్ల బోనస్ అందిందని అన్నారు. ఈ కార్యక్రమం లో పి ఏ సీ ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు కుళ్ళ సిద్దులు, బీసు కృష్ణంరాజు, అరె మల్లేశం, గవ్వల నరసింహులు, సాగర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బండి ఉపేష్, మారుపల్లి బిక్షపతి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, సీఈఓ వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి, రైతులు కుండే సంపత్, చిక్క శ్రవణ్, కాసుల భాస్కర్, సుంకరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 3*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొలి మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి ఫూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య పాల్గొని మాట్లాడుతూ మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన ఏకైక మహిళ సావిత్రి భాయి ఫూలే అని, దేశంలో గొప్ప మహిళా సంఘసంస్కర్తగా, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం ఉద్యమకారిణి అని కొనియాడారు. దేశంలోని మహిళలందరూ ఆమెను స్ఫూర్తి గా తీసుకొని అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. గతంలో



అధికారంలో ఉన్న పార్టీలు ఆమె త్యాగాన్ని గుర్తించలేదని, కాంగ్రెస్ పార్టీ వారి త్యాగాన్ని గుర్తించి, వారి జయంతి రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం చాలా గొప్ప విషయమన్నారు ఈ కార్యక్రమంలో భూమండ్ల అశోక్, సంగు శేఖర్ రెడ్డి, బుగ్గ మహేష్, జూకంటి మధు, కాంబోజు నాగరాజు, వట్టిపల్లి మధు, కొల్లూరి రంజిత్, గవ్వల సిద్ధులు, బాల్ద మధు, ఆలేటి ఉమేష్, భూమండ ప్రశాంత్, శ్రీకాంత్,నవీన్, సాయికిరణ్, వడ్డెబోయిన జహంగీర్, రేగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 3*

బ్యాంకుల సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కెనరా బ్యాంక్ మేనేజర్ శాంతరాజు, ఎస్ ఎస్ టి కౌన్సిలర్ మల్లయ్య అన్నారు మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో శుక్రవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి) ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జె జె బి వై,పీఎం ఎస్ బి వై,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి బ్యాంకుల ద్వారా లబ్ధి పొందాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ గురించి వ్యక్తిగత వివరాలను ఓటీపీలను ఎవరికి తెలియపరచరాదని అన్నారు ఆన్లైన్ మెసేజ్ లు వస్తుంటాయని అధిక వడ్డీకి ఆశపడితే సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియపరచరాదని ఓటీపీలు ఏ బ్యాంకు అధికారి కూడా ఫోన్లో అడిగారు కాబట్టి ఎవరికీ చెప్పకూడదు ఒకవేళ సైబర్ నేరాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలియ పరచాలని బ్యాంకుల ద్వారా కూడా ఎఫ్డి చేస్తే అధిక వడ్డీ చిన్న వ్యాపారస్తులకు ముద్ర లోన్లు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్,కారోబార్ కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం

*తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స నిర్వహించారు. ఎదలో ఉన్న వాటిని కృత్రిమ గర్భధారణ చేశారు. అనంతరం చూడి పరీక్షలు నిర్వహించారు. మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి ,దూడలకు నట్టల నివారణ మందులను క్యాల్షియం టానిక్స్ లు అందజేశారు. రైతులకు కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువులపై అవగాహన కల్పించారౌ విటమిన్ ఇంజక్షన్లు అందజేశారు. పాల దిగుబడిని పెంచే మిశ్రమాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఏఎస్ డాక్టర్ రామారావు, డాక్టర్ రామ్ చంద్రారెడ్డి, సూపర్వైజర్ భానుచందర్ ,పశు వైద్య సిబ్బంది ఎల్ఎస్ఎ శేఖర్, రవి ,వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేంద్ర, శంషొద్దీన్, గోపాలమిత్రలు వీరు ,బాలేష్ ,హర్ష, మహేష్ ,పి ప్రవీణ్, కే ప్రవీణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## ముగిసిన మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీలు

*రాజపేట, జనవరి 3 ప్రభాతవార్త*



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీలు శుక్రవారం రాజపేట ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ కార్యక్రమంలో విజేతలకు రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మాతృ భాషతో పాటు ఇంగ్లీషు కూడా మాట్లాడటం నేర్చుకోవాలని, ప్రతిరోజు మాట్లాడటం ద్వారా భాషపై ఎక్కువ పట్టు సాధించవచ్చని అన్నారు. రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత మాట్లాడుతూ, విద్యార్థుల్లో గల నైపుణ్యాలను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తున్న ఇ. ఎల్. టి. ఏ.ని అభినందించారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మొదటి బహుమతి చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.అక్షయ, ద్వితీయ బహుమతి రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. అజయ్, కన్సోలేషన్ బహుమతి బొందుగుల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. డి. సదియ లు గెలుచుకున్నారు. ఇంగ్లీష్ ఎలక్యూషన్ లో మొదటి బహుమతి రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన వై. పూర్వి, ద్వితీయ బహుమతి రాజపెట ఉన్నత పాఠశాలకు చెందిన కే. రిషిత, కన్సోలేషన్ ప్రైజ్ పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. అఖిల్ లు గెలుచుకున్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా రాజపేట మండల కన్వీనర్ కే. రమేష్ , ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ రెడ్డి , శ్యామ్ సుందర్ , సౌజన్య , శోభ , జానకి , సుధారాణి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల బాలికల విద్యకు కృషిచేసిన గొప్ప నాయకురాలు సావిత్రిబా యి పూలే

హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, (ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల బాలిక ల విద్య కోసం వివక్షతను ఎదు ర్కొంటూ పోరాడిన గొప్ప నాయ కురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని బీసీ భవన్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే బాలికల విద్య, సమానత్వం కోసం సాధించడానికి పోరాడారన్నారు , భారత సమాజంలో గొప్ప మార్పుకు సావిత్రిబాయి పూలే పునాదులు వేశారన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం మహిళా ఉపాధ్యా యుల దినోత్స వం గా ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం



పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీవ, పట్టణ సహాయ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, మేకల వెంకటేశ్వర్లు, కొలపాటి వెంకటేశ్వర్లు, ఎరబోలు వెంకట రమణ, ముశం సత్యనారాయణ కర్నే కృష్ణ, కొండ లింగారావు, వసంత రెడ్డి శ్రీనివాసరావు,జక్కు ల వెంకటేశ్వర్లు ఇతర బీసీ సం ఘం నాయకులు పాల్గొన్నారు .

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నేరేడుచర్ల జనవరి 3 (ప్రభాతవార్త

నేరేడుచర్ల—లోసావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అనగానే అందరికీ ఆమె జ్యోతిరావు పూలే భార్యగానో, లేదంటే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగానో మాత్రమే తెలుసని. భారతీయ సమాజంలో వేల ఏళ్లుగా పాతుకుపోయిన కుల వివక్ష, అంటరానితనం, సతీ సహగమనం, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాల వంటి అసమంజస, అమానవీయ పద్ధతులను రూపుమాపి, అందరూ సమానమే, అందరికీ చదువు, సంపద హక్కులు కావాలని, చదువొక్కటే మనిషిని సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చేస్తుందని చాటి చెప్పి, తన యావజ్జీవితాన్ని ధారపోసిన గొప్ప సంఘసంస్కర్త, త్యాగశీలి అని పేర్కొన్నారు. పూలే దంపతులకు



భారతరత్న ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలోబీసీ. ఎస్ సి.ఎస్ టి. మైనారిటీ ఐక్యవేదిక సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్, అ ఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీను మాజీ ఉపసర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఇంజమూరి రాజేష్ బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఊదర వెంకన్న కొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఎస్ కే హఫీజ్, సామాజిక ఉద్యమకారుడు తక్కెళ్ళ నాగార్జున, ఎస్.కె మధా వెన్నం సురేష్, చింతకుంట్ల సైదులు పెదపంగ కాటమయ్య, ఇంజమూరి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు

## భక్త జన సందోహంగా లక్ష కుంకుమార్చన

హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, (ప్రభాతవార్త:

హుజూర్ నగర్ పట్టణంలో టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజ అశేష భక్త జన సందోహం మధ్య వైభవంగా నిర్వహించారు. ఉదయం స్థానిక భక్తులైన నారగోని శంకర్, నీరజ దంపతుల ఇంటి నుండి లక్ష కుంకుమను దేవాలయానికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది. శ్రీకృష్ణ,గోదా ఉత్స వ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాన్ని అర్చకులు నిర్వహిం చారు. అనంతరం పట్టు వస్త్రాల తో పూలు, తులసిమాలలతో స్వామివారిని సర్వ సుందరంగా అలంకరించారు. సరస్వతి అమ్మవారి మూలవరులకు పూలమాలలతో అలంకరించారు లక్ష కుంకుమ పూజ సందర్భంగా మహిళలు విశేషంగా పాల్గొన్నా రు. మహిళలు అమ్మవారికి లక్ష కుంకుమను అలంకరించారు. శ్రీరంగనాథ సహస్రనామార్చన ను మహిళలు శ్రావ్యంగా పఠించారు. సాయంకాలం



అమ్మవారిని గాజులతో, పండ్లతో చక్కగా అలంకరించి పూజ కార్యక్రమం నిర్వహించారు. టి.టి.డి ఆల్వార్ దివ్య ప్రబంధం ప్రాజెక్ట్ వారి సౌజన్యతో శ్రీ మాన్ ముడుంబ దామోదర చార్యులు ఈనాటి పాశురంపై ప్రవచనం వినిపించా రు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, అర్చకులు అఖిలా చార్యులు, పురుషోత్తమ శర్మ, మహిళలు భవాని, చంద్రకళ, శ్రీలత, జ్యోతి, జానకి,మొదలగు వారు పాల్గొన్నారు

## పెంచిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీవో ను వెంటనే అమలు చేయాలి




హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, (ప్రభాతవార్త :

గత సంవత్సరం అక్టోబర్ నెలలో కుదిరిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేసి పెరిగిన కూలి వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ అను బంధ సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఉన్న సివిల్ సప్లై గోదాం వద్ద నిరసన దీక్ష చేస్తున్న హమాలి కార్మికులకు మద్దతు తెలిపి అనంతరం మాట్లాడుతూ జనవరి ఒకటి నుండి న్యాయమైన కోర్కెల కోసం హమాలి కూలి రేట్లు పెంపు కోసం నిరవధిక దీక్ష చేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఒప్పంద హామీలు అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని సివిల్ సప్లై అధికారులను హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించు కునే అధికారం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేస్తూ ఎటిఎం/ఎటిఆర్లను పెట్టే కొత్త నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లయిస్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బానోతు సైదులు పందుగ వెంకన్న, పొనుగోటి గోపి, జక్కుల మల్లయ్య, ఏ బాలాజీ, బి. బిక్షం, వెంకన్న, చక్రాలవెంకన్న, లింగ మ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు

## వెన్న వెంకన్నగా అలంకరణ

నేరేడుచర్ల జనవరి 3 (ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వెన్న వెంకటేశ్వరుడిగ దర్శనమిచ్చారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి సుమారు 5 కిలోల వెన్నతో వెంకటేశ్వర స్వామిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. విష్ణు సహస్రనామం. సేవా కాలం తిరుప్పావై పుష్పాలంకరణ



పఠనం చేశారు. సాయంత్రం తామర పూలతో పూజ చేసి కుంకుమార్చన చేశారు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# హుజూర్ నగర్ వార్త

## మహిళల అభ్యున్నతికి పోరాడిన సావిత్రిబాయి

నేరేడుచర్ల జనవరి 3 (ప్రభాతవార్త



మహిళల అభ్యున్నతి. చదువు కోసం పోరాడిన వనిత సావిత్రిబాయి పూలే అని జనసేన పార్టీహుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జ్ సరి కొప్పుల నాగేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం నేరేడుచర్ల లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల లో పాల్గొని మాట్లాడుతూ మతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని పేర్కొన్నారు. మొదట మున్సిపల్ ఉద్యోగులకు. కార్మికులకు. కేకులు మిఠాయిలు పంపిణీ చేసి సీనియర్ మహిళా కార్మికురాలు గురువమ్మును శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, అంజి, రవి, అర్జున్, ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది జానకి రాములు, మధు, నజీర్, సైదులు, నాగరాజు, అనిత, కల్పన, షేక్ జానీ, సైదులు, మట్టయ్య, బాబు, శ్రీను, రామ, గురువమ్మ బుజ్జమ్మ, కాశమ్మ వార్డు ఆఫీసర్ లు.మున్సిపల్ కార్మికులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

గరిడేపల్లి, జనవరి 3, (ప్రభాతవార్త :



మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అ ఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఐద్వా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి మాట్లాడుతూ సంఘసంస్కర్త ఉపాధ్యాయులు ఆయన జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే మహిళ కోసం పోరాటం చేసిందన్నారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేశారన్నారు. మహిళల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన ఉద్యమకారిగా ఆమె అభివర్ణించారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహిళలు ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సరిత, జుట్టుకొండ సుశీల, బొల్లేపల్లి రాములమ్మ, ఆవుల సరోజన, జుట్టుకొండ పిచ్చమ్మ, ధనలక్ష్మి, అనసూయమ్మ, పిచ్చమ్మ, లింగమ్మ, ధనమ్మ, జ్యోతి, నాగమ్మ, లక్ష్మమ్మ, ధనమ్మ, నాగమణి, శ్రీలత, సీతమ్మ, పద్మ, యశోద తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

అలుగుబెల్లి గరిడేపల్లి, జనవరి 3, (ప్రభాతవార్త



:గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ ంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సివిల్ సప్లై గోదాం ముందు వినూత్న రీతిలో హమాలీల దీక్షలు

చౌటుప్పల్, జనవరి 3 (ప్రభాతవార్త)

తెలంగాణ సివిల్ సప్లై శాఖలో హమాలీ కార్మికులకు గత ఏడాది ఒప్పందం ప్రకారంగా పెంచిన ధరలకు సంబంధించిన జీఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం సివిల్ సప్లై గోదాం ముందు కార్మికులు మోకాళ్లపై నిల్చుని వినూత్న రీతిలో దీక్షలను చేపట్టారు. గత మూడు రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవధిక దీక్షలను చేపడతామని హెచ్చరించారు. ఒప్పందం ప్రకారం 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జీఓను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జీఓను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, ఎండి.రేహానమాన్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాపగల్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కొక్కు సైదులు, ఆరుట్ల నరేష్, ఇరిగి సంజీవ, కొరగోని ఈశ్వర్, బోదుల లింగస్వామి, కెమల్లయ్య, కొరగోని శ్రీకాంత్, పాపగల్ల లింగస్వామి, కె.నర్సింహా, కాసోజు వెంకటయ్య, స్వామి, ఎ.బాబు, శంకరయ్య తదితరులున్నారు.






## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చౌటుప్పల్, జనవరి 3 (ప్రభాతవార్త)



భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మున్సిపాలిటీలోని లింగోజిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే సమాజ సేవను కొనియాడుతూ ఆమె ఆశయాల సాధన కోసం పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు, సదుపాయాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి తనవంతు సహాయంగా 10016లను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేశం, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది ఎల్లయ్య, గుండెబోయిన ఐలయ్య తదితరులున్నారు.

## బిజెపిని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 3 (ప్రభాతవార్త)

రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, ఎన్నికల అధికారి గుజ్జుల సురేందర్‌రెడ్డిలు అన్నారు. బిజెపి మండల కమిటీ ఎన్నికల నిర్వాణపై శుక్రవారం బిజెపి మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు. బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ అధినాయకత్వం గుర్తించి వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసోజు భిక్షమాచారి, బచ్చనగోని దేవేందర్ యాదవ్, భాస్కర నర్సింహా, వంగరి రఘు, సాగర్ల లింగయ్య, దాసోజు వెంకటాచారి, నందగిరి జగత్‌కుమార్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, జక్కర్తి భిక్షం, బండమీది కిరణ్, గొల్లూరి యాదగిరి, ఉష్కాగుల గిరిబాబు, సంపతి సుధాకర్‌రెడ్డి, సుర్వి వెంకటేశం, బీరప్ప, హతీరాం, బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకటేశం, శ్రీను, నర్సింహా, మంజునాథ్‌రెడ్డి, లింగస్వామి, శివాజీ, వెంకటేశం, ఆత్కూరి రాములు, నాగరాజు, సురేష్, జంగారెడ్డి, సాయి సాగర్, వినోద్, సత్తయ్య, నరేందర్ తదితరులున్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

చౌటుప్పల్, జనవరి 3 (ప్రభాతవార్త)



భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను బిజెపి చౌటుప్పల్, మున్సిపల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మహిళా ఉపాధ్యాయురాలిగా అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ వేడుకల్లో బిజెపి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు నూకల వెంకటనారాయణరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, కె.శ్రీదేవి, రామనగోని శంకరయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వేణు, చినుకని మల్లేశం, బత్తుల జంగయ్య, భిక్షమాచారి, ముత్యాల భూపాల్‌రెడ్డి, మన్నె ప్రతాప్‌రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, యాదయ్య, వెంకటేశం, పోలోజు శ్రీధర్‌బాబు, రామనగోని దీపిక, కదారి కల్పన, ఆలె చిరంజీవి,కృష్ణ, సరితారెడ్డి, సురేఖ, నీరజ, విజయలక్ష్మీ, ప్రవీణ్, ఐలయ్య, ధనుంజయ్య, రాజశేఖర్‌రెడ్డి, భాను, సురేష్, నాగరాజు, సాయి, శ్రీనివాస్, రాజేష్, పురుషోత్తం, యాదయ్య, దామోదర్‌రెడ్డి, ప్రవీణ్, లింగస్వామి, గణేష్, శ్రీధర్‌రెడ్డి తలదితరులున్నారు.

## మధుసూదనాచారిని కలిసిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ప్రతినిధులు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 3 (ప్రభాతవార్త)



తెలంగాణ తొలి శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారిని సంస్థాన్ నారాయణపురం మండల స్వర్ణకార సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సం.ర శుభాకాంక్షలు తెలిపారు. విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, రాజకీయంగా ఎదగాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి బాలబ్రహ్మాచారి, దాసోజు వెంకటేశ్వర్లు, చొల్లేటి యాదగిరిచారి, కొండోజు వెంకటేశ్వర్లు, వజ్రాల వెంకటాచారి, కొండోజు విజయ్‌కుమార్, మహేశ్వరం నాగభూషణచారి, సంబోజు సురేష్‌చారి, కూరేళ్ల జలందరాచారి, గుంటోజు కుమారస్వామి చారి తదితరులున్నారు.

## కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 3 (ప్రభాతవార్త)



కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే కాంగ్రెస్ పార్టీ అమల్లోకి తీసుకరావాలని పలువురు బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో తలపెట్టిన మహాసభకు నారాయణపురం మండలానికి చెందిన బిసి సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ భిక్షం, సూరపల్లి వెంకటేశం, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, చిలువేరు ముత్యాలు, సికిలమెట్ల ప్రభాకర్, ఎదుల తిరుమలేష్, రామకృష్ణ, చిలువేరు శ్రీశైలం, చిలువేరు సత్తయ్య తదితరులున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి

చౌటుప్పల్, జనవరి 3 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం పాటు పడుతున్నామని ట్రాన్స్‌కో ఎఈ రాజుల సతీష్ అన్నారు. మున్సిపాలిటీలోని 19వ వార్డు పరిధిలో స్థానిక హైవేప్లాం మార్కెట్ నుంచి గాంధీ పార్కుకు వచ్చే రోడ్డులో గల 50 ఏళ్ల విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఎఈ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంలను శుక్రవారం కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. గత 50 ఏళ్ల నుంచి ఇండ్ల మీదు నుంచి విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండేవని, వాటిని పరిష్కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సత్యం, సంతోష్‌కుమార్, వెంకటరెడ్డి, నాగరాజు తదితరులున్నారు.

## లింకురోడ్లతోనే పట్టణాలు అభివృద్ధి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జనవరి 3 (ప్రభాతవార్త)

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ చుట్టూ గ్రామాలను కలుపుతూ లింకురోడ్డు నిర్మాణాలను చేపట్టి చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లిలోని బిసి కాలనీ నుంచి 2 కిలో మీటర్ల మేర చేపట్టిన బిటి రోడ్డు పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, పోలోజు అనిల్‌కుమార్, ఆవుల ఏసు, ఎర్రగోని లింగస్వామి, శ్యామకూర యాదయ్య తదితరులున్నారు.



## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 3 (ప్రభాతవార్త)

సంస్థాన్‌నారాయణపురంలో బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బిసి సంఘం నియోజవకర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బొల్లెపల్లి లక్ష్మణ్, సత్తెమ్మ, మందుగుల బాలకృష్ణ, బచ్చనగోని గాలయ్య, సిలివేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి, కరంటోతు శ్రీను, సూరెపల్లి శివాజీ, ఏపూరి సతీష్, దుబ్బాక భాస్కర్, రాచకొండ రమేష్, ఉప్పల నాగరాజు, శ్రీకాంత్, ఆంజనేయులు, గునగంటి రాజు, చిలుకూరు శ్రీనివాస్, గణేష్, నవీన్ తదితరులున్నారు. మంగ్య నాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ కార్పోరేషన్ చైర్మన్ శివసేనారెడ్డిని కలిసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

చౌటుప్పల్, జనవరి 3 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పోరేషన్ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డిని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సం.ర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు తాను అందిస్తానని తెలిపినట్లు మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**వలిగొండ, జనవరి 3 (ప్రభాతవార్త):**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం శాఖ గ్రంథాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 180 సంవత్సరాల క్రితమే మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఆనాటి సమాజ కట్టుబాట్లను సంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి ధైర్యశాలి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెల రామచంద్ర, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమల్ల యాదగిరి, దుబ్బ దానయ్య, కొండూరు సాయి, సంగిశెట్టి కిష్టపర్, గ్రంథాల ఇంచార్జ్ పిట్టల ఆంజనేయులు, మధు అశోక్ అంజయ్య చంద్రశేఖర్ రాఘవేందర్ శ్రీకాంత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు



## అక్రమనకు గురవుతున్న నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని అధికారులకు వినతులు

**రామన్నపేట, జనవరి 3 (ప్రభాతవార్త)**

రామన్నపేట మండల కేంద్రంలో ని నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ శుక్రవారం సిపిఎం నాయకులు సంబంధిత అధికారులకు వినతిపత్రాలుఅందజేశారు. ఈ సందర్భంగా రామన్నపేట సిపిఎం మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ రామన్నపేట మెయిన్ రోడ్ కు ఉన్న ప్రభుత్వ స్థలంలో గతంలో నేతాజీ క్లబ్ నిర్వహించారు. ఆతర్వాత 1994లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్వహించారు. నేడు ఈ స్థలం నిరుపయోగంగా మారడంతో ఈ విలువైన స్థలంను కొంత మంది అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని కావున వెంటనే సదరు స్థలానికి పెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కంప్లెక్ నిర్మాణం చేయాలనీ వారు స్థానిక తాసిల్దారు ఎంపిడిఓ, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, అమూద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, బొల్ల వెంకన్న, అప్పం సంతోష్, కుందూరు వెంకటేశ్వర్లు, నకిరేకంటి సురేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, వేముల మల్లేష్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అంకితభావంతో పనిచేయాలి

**వలిగొండ డిసెంబర్ 3 (ప్రభాతవార్త) :**

ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషిస్తూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన సందర్భంగా నిర్వహించిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా ఉపాధ్యాయురాళ్ల జె.విజయ నిర్మల,సిహెచ్.కవిత,ఏ. చంద్రకళ, వై.విమల, కే.లక్ష్మీ, ఎం.శారద లను ఘనంగా సన్మానించి మాట్లాడుతూ మహిళల విద్య కోసం మొట్టమొదటిగా దేశంలోనే బాలికల పాఠశాలను స్థాపించి విద్యాభ్యాసం చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయులురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషిస్తూ విద్యార్థులకు మెలకువలు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్, ఉపాధ్యాయులు పి. నాగేందర్, సైదిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, గులాం.జిలాని,వెంకటేశం, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిది చెక్కు అందజేత

**అడ్డగూడూరు, జనవరి 3 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన ఒర్సు వెంకన్న గత ఏడాది గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకొని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. వెంకన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.60వేలు మంజూరు య్యాయి, దీనికి సంబంధించిన చెక్కును స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. అందరితో కలివిడిగా ఉండే వెంకన్న మృతి చెందడం బాధాకరమని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతోటి పేదలకు సీఎం సహాయనిధి కింద గ్రామంలో అనేక మందికి నిరుపేదలకు లబ్ది లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బుసిపాక చెన్నయ్, కాంగ్రెస్ నాయకులు అంబటి భాస్కర్ గౌడ్, ఒర్సు పురుషోత్తం, తునికేసి వెంకటరెడ్డి, గుడాల మాధవరెడ్డి, ముస్కు కృష్ణారెడ్డి, ఒర్సు కృష్ణ, తుమ్మల నర్సిరెడ్డి, లోడంగి మల్లయ్య, శ్యామల సైదులు, బీసు యాదయ్య, అంబటి సోమనరసయ్య తదితరులు పాల్గొన్నారు,



## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**అడ్డగూడూరు, జనవరి 03 (ప్రభాతవార్త):**

స్త్రీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో ఆ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి 194వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమ సమాజం కొరకు సావిత్రిబాయి పూలే నిరంతరం కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ఎస్ నాయకులు తుప్పతి బీరప్ప, కలిమెల నర్సయ్య, పూజారి సైదులు, బుర్ర అనిల్ కుమార్, గూడెపు పాండు, నాగులపల్లి బీరప్ప, సురేష్, ఐలయ్య, దామోదర్ పాల్గొన్నారు.



## రూల్స్ ను పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

### జిల్లా రవాణాశాఖ అధికారి సాయి కృష్ణ

**భువనగిరి రూరల్ జనవరి 3 (ప్రభాతవార్త) :**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వనపర్తి గ్రామ శివారులోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో శుక్రవారం "ట్రాఫిక్ రూల్స్ నీ పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ అధికారి సాయికృష్ణ హాజరై విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సమయంలో హెల్మెంట్ ధరించి,




అతివేగంగా వెళ్లకూడదని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ కూడదని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు యువతి, యువకులు వాహనాలు నడపడం నేరమని, జైలు శిక్ష తో పాటు బండి పేపర్లు,మీ తల్లి, తండ్రుల లైసెన్సు రద్దు చేయబడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రజలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ జనవరి 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు.

## ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు.

**మోత్కూర్ జనవరి 3 (ప్రభాతవార్త**

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలదండలు వేసినివాళులు అర్పించిన తీలీఠీ మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ పట్టిణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను మాజీ సర్పంచ్ బయని పిచ్చయ్య జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ దాసరి తిరుమలేష్ కూరెళ్ల పరమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు నేర్లకంటి మచ్చగిరి పానుగుల్ల విష్ణుమూర్తి చోల్లేటి నరేష్ అన్నందాస్ విద్యాసాగర్ నేర్లకంటి శీను చేతరాశి వెంకన్న మొరిగాల శీను దాసరి నవీన్ కూరెళ్ల ఇంద్రశేఖర్ జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి



రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు మోత్కూరులో మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద సావిత్రి భాయి పూలే 194 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్త్రీ సమాజం కోసం నిరంతర కృషి చేయడంతో పాటు భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఆదర్శమూర్తి సావిత్రిభాయి పూలే ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు సకినాల వివేక్ దామరోజు సత్యనారాయణ చారి, బత్తిని ప్రభాకర్, భిక్షపతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి అభివృద్ధికి కృషి చేయ్యాలి కుంభం కీర్తి రెడ్డి

**భువనగిరి రూరల్ జనవరి 3 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని శుక్రవారం కుంభం కీర్తి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,. భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామి ఇవ్వడంతో భువనగిరి నియోజకవర్గ ప్రజల పక్షాన రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సావిత్రిబాయి పూలే త్యాగాలతోనే సమాజంలో మార్పు మొదలు అయిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో సావిత్రిబాయి పూలే జయంతి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న అణగారిన సమాజం కోసం, స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం పోరాటం చేశారని వారి పోరాట ఫలిత మూలంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారని తెలిపారు.అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసించే హక్కును పొందుతున్నారని తెలిపారు.నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగం మూలంగానే నేడు ఆధునిక భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావులు చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు.మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, ఖండాలా తాలూకాలోని నయాగావ్ గ్రామంలో జనవరి 3 న 1831 లో సావిత్రిబాయి జన్మించింది.ఆనాటి సామాజిక కట్టుబాట్ల దృష్ట్యా తన తొమ్మిదవ యేటనే జ్యోతిరావు పూలేతో సావిత్రిబాయికి వివాహం జరిగిందని పూలే దంపతులకి వివాహమైన తదనంతరం సాంప్రదాయక జీవితంలో భాగంగా పిల్లలు కనాలని ఆలోచన లేకుండా సమాజంలో వెనుకబాటుకి గురవుతున్న పీడితులే తమ బిడ్డలుగా భావించి సొంత బిడ్డల్ని కూడా లేకుండా అణగారిన సమాజం కోసం,మహిళల అభ్యున్నతి కోసం సామాజిక రాజకీయ పోరాటాలు చేశారని అన్నారు



అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్,బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య ,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది , పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు

భువనగిరి జనవరి 3 ప్రభాతవార్త :

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.

మోత్కూర్ జనవరి 3 ప్రభాతవార్త

క్రీడలు క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జాతీయ భావాన్ని స్నేహభావాన్ని పెంపొందించ చేస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు శుక్రవారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని భుజిలాపురం గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందని గ్రామాలలో ఉన్న యువకులలో దాగి ఉన్న ప్రావీణ్యతను వెలికితీయడానికి క్రికెట్ పోటీలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు క్రీడలతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తీవ్రంగా కృషి చేస్తున్నానని పని చేస్తే నియోజకవర్గంలో లేకుంటే సెక్రటేరియట్లో మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారుబునాది గాని కాలువ ధర్మారం కాలువలు పూర్తి చేసి గోదావరి నది జలాలతో ఈ ప్రాంతంలో రైతు ఆనందాలను చూడాలని వాటి నిర్మాణం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు తాటిపాముల నుండి జానకీపురం వరకు బ్రిడ్జి నిర్మాణం కోసం బుజిలాపురం గ్రామం దేవాలయం నుండి 600 మీటర్ల రోడ్డు నిర్మాణం మంజూరైనట్లు అని తెలిపారు విద్యా వైద్యం క్రీడలతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు వ్యవసాయం చేస్తూనే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ ప్రస్థానం చేశారని అందులో ప్రజలకు సేవ చేసుకుంటూ నలుగురికి అన్నం పెట్టే రైతుగా ఉండాలని కోరుకొని పనిచేస్తున్నానని ఈరోజు వ్యాపారం కోసం తాపత్రయపడలేదని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య కౌన్సిలర్ మలిపెద్ది రజిత పిఏసిఎస్ చైర్మన్ పే లపూడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ కాంగ్రెస్ జిల్లా నాయకులు పైల సోమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మల్లారెడ్డి మాజీ సర్పంచ్ అంజయ్య స్థానిక ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# క్యాబినెట్ సబ్ కమిటీ తీర్మానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ,

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

భువనగిరి జనవరి 3, ప్రభాతవార్త

రైతు భరోసా విషయంలో అంటే పంట పెట్టుబడి సాయం గురించి క్యాబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తున్నామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు . అనేక అబద్దాలతో ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా ప్రతి రంగాన్ని నష్టాల్లోకి నెట్టేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని ఆమె ఆరోపించారు. రైతులను అరగోస పెడుతున్న ఈ ప్రభుత్వం ఇప్పటికీ పంట పెట్టుబడి సాయంపై స్పష్టతనివ్వకపోగా దరఖాస్తు చేస్తేనే భరోసా అనే మాట చెప్పు దన్నారు. రైతన్నకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ను కచ్చితంగా అమలు చేయాలని. దరఖాస్తు చేస్తేనే రైతు భరోసా అంటే ప్రభుత్వాన్ని చేయి చాచి అడుక్కోవాలని పరోక్షంగా చెప్పున్నట్టే న ని ఆమె విమర్శించారు.రైతును బిక్షగాడిని చేయడమే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యమా? రైతుకు ధైర్యాన్ని ఇవ్వడం మరచి రైతును అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజార్చుచున్నదని ఆమె ఆరో పించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం" నిలవదన్నా రు. ప్రతి ఐదు ఎకరాలకు ఒక రైతు వేదిక, శాటిలైట్ సర్వే తో పాటు ఏఈఓ ద్వారా లెక్కలు కూడా సిద్ధంగా ఉన్నాయని,వా టిని ఉపయోగించి ప్రభుత్వమే నిర్ణయం తీసుకుని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేయాలని డిమాండ్ ఆమె చేశారు.



# కేటీఆర్ ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

భువనగిరి జనవరి 3, ప్రభాతవార్త:

బియర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ పట్టణంలోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు మర్యాద



పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్ ను కలిసిన వారిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్ , ఆర్.రవీంద్ర కుమార్ , కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , ఎన్.భాస్కర్ రావు , కంచర్ల భూపాల్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ గ్రంథాలయ ఛైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి , రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి , చాడ కిషన్ రెడ్డి , నంద్యాల దయాకర్ రెడ్డి , గుజ్జ యుగంధర్ రావు , చింతల వెంకటేశ్వర్ రెడ్డి,నేవూరి ధర్మేందర్ రెడ్డి , పల్లె ప్రవీణ్ రెడ్డి,వలమల కృష్ణ , నూకల యుగంధర్ రెడ్డి ఉన్నారు.

# జిల్లా పాలనాధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ..

భువనగిరి జనవరి 3 ప్రభాతవార్త :

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో డి సి పి రాజేష్ చంద్ర,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెంట్ సైదులు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్ ప్రసాద్, ఎంపీడీవోలు, తహసిల్దార్ ,ప్రజాప్రతినిధులు,, వివిధ సంఘాల నాయకులు, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులందరూ కలిసి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి నుంచి నోటు పుస్తకాలు, పెన్నులు, లను కలెక్టర్ స్వీకరించారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత


సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయిపూలే

*మాడుగులపల్లి, జనవరి 03 ప్రభాతవార్త :*


భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు ఆడపిల్లల చదువు కోసం నిరంతరం కృషి చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమ కారిని, సావిత్రి భాయి పూలె 194వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి మాడుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఇస్మాయిల్, వెంకట్రాములు, శ్రీలత, వినోద, శోభరాణి, శ్రీలక్ష్మి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించినఈ సందర్భంగా ఉపాధ్యాయులు నాగేశ్వరావు మాట్లాడుతూ బాలికలు సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకొని చదువులలో చక్కటి ప్రతిభను సాధించిన వారు అన్ని రంగాలలో రానించే విధంగా కృషి చేయాలనీ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ఈ సందర్భంగా చదువుల తల్లి సావిత్రి భాయి పూలె ను జయంతి ని, మహిళా



ఉపాధ్యాయ దినోత్సవం ను అధికారికంగా ప్రకటించింది. ఉత్సవాలను దేశం లోని మహిళలందరు ఆదర్శంగా తీసుకోవాలని, శుక్రవారం సావిత్రి భాయి పూలే 194 వ జయంతి సందర్భంగా మాడుగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి భాయి పూలె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా నిర్వహించు టకు ఉత్తర్వులు జరిచేనందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుందూరు రఘువీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జీవిఆర్

*మాడుగులపల్లి, జనవరి 03 ప్రభాతవార్త :*



నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలు కలిగి వారి వారి రంగాలలో అభివృద్ధి ని సాధించాలని, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు అయ్యాక చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకుపోయి స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకై కృషి చేయాలనీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జాన్పాడు దర్గా ఉత్సవాల ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త: జనవరి 3*

. శుక్రవారం పాలకీడు మండలంలోని జాన్పాడు గ్రామంలో గల శ్రీ హజరత్ జాన్ పాడ్ సైదులు బాబా దర్గా వద్ద ప్రతి జనవరి 3 వారం 24,25, లలో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ జాన్పాడుదర్గా ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం దర్గా ముజబర్ సయ్యద్ జానీ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా దర్గా లోనికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, జాన్పాడు గ్రామాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పురుసు ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఉత్సవం విజయవంతంగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉరుసు జరిగేటప్పుడు పారిశుధ్యం పట్ల తగు .జాగ్రత్తలు తీసుకోవాలని, సిబ్బందిని అధికంగా ఏర్పాటు చేసి జాతర జరిగే టైములో 24 గంటలు విధులలో ఉండేటట్లుగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు హాజరు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవో పద్మకు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా వద్ద ఏర్పాట్లకు 65 లక్షలు మంజూరు చేశారని అలాగే సిసి రోడ్ల నిర్మాణం జాతరకు వచ్చు అన్ని రోడ్లను మరమ్మత్తులు చేయాలని పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ప్రదీప్ కు కలెక్టర్ ఆదేశించారు. దర్గా వద్ద పర్మనెంట్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు లొకేషన్స్ ను పరిశీలించాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు ప్రజలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వీలైన చోట్ల మొబైల్ టాయిలెట్స్ మహిళల కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీటి కొరకు మిషన్ భగీరథ అధికారులు తగు



చర్యలు తీసుకోవాలని, ట్యాంకుల ద్వారా నీటిని ఏర్పాటు చేయాలని, తాత్కాలిక బోర్ వెల్స్ ఏర్పాటు చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద సోప్ పీట్స్ తప్పక ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధం కొరకు సిబ్బంది, ట్రాక్టర్లు, ట్యాంకులు, బ్లీచింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్లేస్ లలో నాలుగు టీములను ఏర్పాటు చేసి వారిపై ఒక సూపర్వైజర్ ని పెట్టాలని ఆర్డిఓ శ్రీనివాస్ కి సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యాపారాలకు, గృహ అవసరాలకు, ఉత్సవానికి సపరేటుగా డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఏర్పాటు చేయాలని, అలాగే తగినన్ని ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ ప్లేస్ లలో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని, అలాగే రెండు ఆర్టీసీ బస్టాండ్ లో కూడా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ పరంగా జాగ్రత్తలన్నీ విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని మొత్తం మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు టెంపుల్ చుట్టూ ఉన్న రోడ్లు అలాగే గ్రామంలో ఉన్న రోడ్లు మనమత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో దర్గా ముజావర్ సయ్యద్ జానీ ఆర్డీవో శ్రీనివాస్ డిఎల్పిఓ యాదయ్య డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి ప్రదీప్ ఎలక్ట్రికల్ ఏడి శక్రు నాయక్ ప్రజా ప్రతినిధులు మోతిలాల్ గోపాల్ సుబ్బారావు వెంకట్ దక్కన్ సిమెంట్ జనరల్ మేనేజర్ శ్యామల రావు పెన్నా సిమెంట్స్ మేనేజర్ ప్రకాష్ ఎంపీడీవో లక్ష్మి పంచాయతీ సెక్రెటరీ నాగార్జున ఎం పి ఓ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి -సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

*మాడుగులపల్లి, జనవరి 03 ప్రభాత వార్త :*



చదువుల తల్లి సావిత్రి భాయి పూలేను దేశంలోని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సావిత్రి భాయి పూలే 194 వ జయంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్మారక భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే ఈ దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ఆమె జయంతిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం అన్నారు. సావిత్రి భాయి పూలే ఆనాడు సామాజిక కార్యకర్త గా ఈ దేశంలో అనగారిన వర్గాలకు చదువు చెప్పి మహిళలు అందరికీ స్వేచ్ఛ, సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిందని తెలిపారు. సావిత్రి భాయి పూలే ను నేటి తరం మహిళలు అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళలంగా ఐక్యమై ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయితగాని విష్ణు మరియు నాయకులు సునీత, మోహన్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కోతిని ఢీ కొన్నఘటన లో వ్యక్తి కి గాయాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి03, ప్రభాతవార్త:*

కోతుల గుంపు అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి ఓ వ్యక్తి కి గాయాలైన ఘటన మండలంలోని లింగగిరి శివారులో శుక్రవారం జరిగింది. బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం అమరవరం గ్రామానికి చెందిన పగిళ్ళపల్లి చంటి హుజూర్ నగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో సెల్ ఫోన్ షాపు నిర్వహిస్తున్నాడు. రోజూ మాదిరిగానే తన ద్విచక్ర వాహనం పై తన దుకాణానికి వస్తుండగా లింగగిరి శివారులోని మూలమలుపు వద్ద కోతుల గుంపు అడ్డువచ్చింది. దీంతో కంగారుపడ్డ చంటి సడన్ బ్రేక్ వేశాడు. బైక్ అదుపుతప్పి క్రిందపడటంతో చంటి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో క్రిందపడిన టూ వీలర్ కోతుల గుంపు మీదకు వెళ్లడంతో రెండు కోతులు అక్కడికక్కడే చనిపోయాయి. ఘటనా స్థలంలో ఉన్న స్థానికులు గాయాలైన చంటిని ఆటో లో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తమ సమూహంలోని రెండు కోతులు చనిపోవడంతో వానర మూక రోడ్డుమీదకు వచ్చి చనిపోయిన కోతుల చుట్టూ చేరి రహదారిపై యాగీ చేయడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కొద్ది సేపటి తరువాత స్థానికులు కోతుల మృతదేహాలను పక్కకు జరిపి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.





## భక్తి శ్రద్ధలతో గోపూజ

*జహుజూర్ నగర్ రూరల్, జనవరి03,*



ప్రభాతవార్త: మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం గోపూజ ఘనంగా నిర్వహించారు. గోవు ను పూజిస్తే ముక్కోటి దేవతారాధన చేసిన ఫలం లభిస్తుందని, గ్రహదోషాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు తెలిపారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా 19 వ రోజు వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్సవం లో బాగంగా గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన తదితర నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిపారు . గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి పందొమ్మిదవ పాశురం విన్నవించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద చేసారు. గోపూజ అనంతరం బేతవోలు గ్రామానికి చెందిన శ్రీ కనకదుర్గ కోలాట భజన బృందం వారిచే కోలాట భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, పాలకవర్గ సభ్యులు, ఈవో లక్ష్మణరావు ,అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, యరగాని గోపాలం, యరగాని పూర్ణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, ముడుంబై లక్ష్మి, లీలావతి, విజయ లక్ష్మి, పుష్ప, లత, జాహ్నవి, ఆలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## నేడు అదనపు భవనం ప్రారంభం

*మిర్యాలగూడ జనవరి 3 ప్రభాతవార్త*

ఈ నెల 4న మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయ అదనపు భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ప్రారంభించనున్నారని తహసీల్దార్ ఎన్.హరిబాబు విలేఖరులకు శుక్రవారం రాత్రి తెలిపారు. ప్రస్తుత భవనం విశాలంగా లేక పోవడంతో ఛాంబర్, సమావేశం హాలు, కంప్యూటర్ రూం, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గదులు సుమారు ఎసిడిపి, సబ్ కలెక్టర్ నిధులు సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినట్టు ఆయన తెలిపారు.



## కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి

*హుజూర్‌నగర్ రూరల్, జనవరి, ప్రభాతవార్త:*



ఎన్నికల ముందు కాంగ్రెస్ పభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసిన తరువాతనే సార్వత్రిక ఎన్నికల కు నోటిఫికేషన్ వేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ నాయకుడు మాడుగుల పరశురాం అన్నారు. మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత బీసీ హాస్టల్లో విద్యార్థులకు సరైన వసతులు , భోజన సౌకర్యం లేక చదువులకు స్వస్తి చెప్పి మద్యలోనే ఇంటిబాట పడుతున్నారని అన్నారు. బీసీ విద్యార్ధుల పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు . ఈ సమావేశంలో గువ్వల వీరయ్య, గురవయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పారా స్పోర్ట్స్ సీఎం కప్ లో గరిడేపల్లి

*గరిడేపల్లి,జనవరి 3, ప్రభాతవార్త*



పారా స్పోర్ట్స్ సీఎం కప్ లో గరిడేపల్లి మండలానికి చెందిన దివ్యాంగ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. గత ఏడాది డిసెంబర్ 31 నుంచి జనవరి 02 వరకు గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన పారా స్పోర్ట్స్ సీఎం కప్ లో మండలంలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన అమరారపు సైదులు, అప్పనపేట గ్రామానికి చెందిన గుర్రం నరేష్ రెడ్డి పారా వాలీబాల్ లో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించగా వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని తెలిపారు. తాము దివ్యాంగులమైనప్పటికీ సాధారణ వ్యక్తుల కంటే ఎంతో అసాధారణ ప్రతిభను చాటగలమని తెలిపారు. దివ్యాంగులు దృష్టి పెడితే సాధించలేనిది ఏదీ లేదని వారు సాధించిన ఈ మెడల్స్ నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు సహకరించిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్ష,కార్యదర్శులకు వారు ధన్యవాదాలు తెలిపారు

## కాలయాపన కోసమే రైతు భరోసా దరఖాస్తులు

*తుంగతుర్తి.జనవరి 4. ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన కోసమే మళ్లీ రైతు భరోసా దరఖాస్తులు పెట్టుకోవాలని అంటూందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్యాబినెట్ సబ్ కమిటీ పేరుతో సంవత్సర కాలం గడిపి మళ్లీ రైతులను మరోసారి మోసం చేయడానికి రైతు భరోసా దరఖాస్తులు పెట్టుకోవాలని అంటుందని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం వద్ద రైతుల భూముల వివరాలు ఉన్నాయని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఆలోచనతోనే ఇలాంటి ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు గతంలో కెసిఆర్ ప్రభుత్వం రైతులకు రెండు పంటలకు రైతుబంధు అందిస్తే మూడో పంటకు ఎందుకీయరని అడిగిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు వివిధ కారణాలు చెప్పి కోతలు పెడుతుందని అన్నారు ఎలాంటి కోతలు లేకుండా రైతులందరికీ రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గుండ గాని దుర్గయ్య. పోలేపాక సోమయ్య. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం ,ప్రభుత్వ విప్

*ఆలేరు జనవరి 3 ప్రభాతవార్త*



సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రం లో సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలు సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతదేశ మొట్టమొదట ఉపాధ్యాయురాలు గా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. పీడిత ప్రజల స్త్రీల విద్య కోసం అహర్నిషలు పాటుపడిన మహోన్నతరులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి అరె ప్రశాంత్, తుంగ కుమార్, సుంకరి విక్రమ్, అందె అఖిల్, కర్రే అజయ్, పోరళ్ల సతీష్, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*రాజపేట , జనవరి 3 ప్రభాతవార్త*

రాజాపేట మండలం దూది వెంకటపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిని విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమ విశిష్టతను వివరించారు. కార్యక్రమానికి మొదటగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాష్ట్రపతి భవన్ ఉద్యాన్ ఉత్సవ్ లో పాల్గొన్న రాజపేట వానరాశి రాకేష్

*రాజాపేట, జనవరి 3 ప్రభాతవార్త*



రాజపేటకు చెందిన యువ కళాకారుడు వానరాశి రాకేష్ ఢిల్లీ రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఐదు రోజుల ఉద్యాన్ ఉత్సవ్ కార్యక్రమంలో నృత్య ప్రదర్శన నిర్వహించి అందరి మన్ననలు పొందాడు. సిహెచ్ నాగార్జున మాస్టర్ ఆధ్వర్యంలో ఈ కళాకారుడు చేసిన నృత్యం అబ్బురపరిచింది. రాజపేటను ఢిల్లీ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వానరసి రాకేష్ ను పలువురు అభినందించారు. సంతోషం వ్యక్తం చేశారు.

## గుర్రం బోడు లిఫ్ట్ చైర్మన్ గా రమావత్ నాగు నాయక్


*మఠంపల్లి జనవరి 0 3 ప్రభాతవార్త:*



మండలంలోని గుర్రంపోడు లిఫ్ట్ చైర్మన్ గా రమావత్ నాగు నాయక్ ను రైతులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ సహకారంతో లిఫ్టుకు ఎటువంటి ఆటంకం లేకుండా రైతులకు సకాలంలో నీరు అందించి పంటలు సమృద్ధిగా పండేలా తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ చెన్న నాయక్ రమావత్ లచ్చిరాం బొడ్కనాయక్ నాయక్ మూడవత్ యంకు నాయక్ శివాజీ నాయక్ మోహన్ నాయక్ మోతిలాల్ నాయక్ రమావత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*రాజాపేట, జనవరి 3 ప్రభాతవార్త*



తహసిల్దార్ కార్యాలయానికి పలు సర్టిఫికెట్ల కోసం, సమస్యల పరిష్కారానికి వచ్చిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర కోరారు. శుక్రవారం మహిళా బృందంతో కలిసి ఆమె తహసిల్దార్ దామోదర్ ను శాలువాతో సత్కరించి మాట్లాడారు. ఇంటి వద్ద, వ్యవసాయ భూమి వద్ద, ఇతర వ్యాపారాలలో మహిళలు బిజీగా ఉంటున్న కారణంగా తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన మహిళలకు వెంటనే మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందజేసి సమస్యలు పరిష్కరించి జాప్యం చేయకుండా పంపాలన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ కు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.

## మృతునికి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం



*రాజపేట, జనవరి 3 ప్రభాతవార్త.*

రాజపేట గ్రామంలో మరణించిన మామిడి సత్తయ్య కుటుంబానికి శుక్రవారం స్వాతి చికెన్ సెంటర్ నెమిలే కేదారిగౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మిత్రులు గౌటే నరసింగరావు, పంది బాలయ్య, బెడిద కృష్ణ, గౌటే మల్లేష్, డప్పు చిన్న,సట్టు నాని, చెరుకు నర్సింలు, చెరుకు కట్నకర్, గౌటే బాబు, ఉప్పరి శంకరయ్య, గౌటే నర్సయ్య, పిండికూర మకయ్య, మహేష్,చింటూ, భాన్, మామిడి చంద్రమోళి, రవి, కనుగంటి మధు, విజయ్, అవినాష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నమిల కేదారిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## మామిడి సత్తయ్య కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

*రాజపేట, జనవరి 3 ప్రభాతవార్త.*

రాజపేటకు చెందిన మామిడి సత్తయ్య మరణించగా శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించిన జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, బెడిదె కృష్ణ గౌటే కృష్ణ, సంగం మధు, కోయ మధు, నర్సింగరావు, మామిడి రమేష్, మామిడి చంద్రమోళి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పుట్టగూడెం తండాలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన రాంజీ నాయక్

*రాజాపేట, జనవరి 3 ప్రభాతవార్త*

రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ముడావత్ రాంజీ నాయక్ చౌహన్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రంగా ఉన్న సందర్భంగా తనవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పేదల కష్టాలు తనకు తెలుసని తాను కూడా పేద కుటుంబం నుంచి వచ్చినట్లు వివరిస్తూ 12 సంవత్సరాలుగా తాను సేవలందిస్తున్నట్లు చెప్పారు. తన పుట్టగూడెం గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు భూక్య లచ్చు నాయక్, భూక్య రమేష్ నాయక్, భూక్యచందు నాయక్, మాడోత్ రమేష్ నాయక్, భూక్య సీతారాం నాయక్, అంజు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య శ్రీకాంత్ నాయక్, మాడవత్ సీతారాం నాయక్, భూక్య నాగరాజు, మూడవత్ దేవదాసు, మూడవత్ నామ, మూడవత్ నవీన్, భూక్య సతీష్ తదితరులు ఉన్నారు

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

మోతె,జనవరి3,(ప్రభాతవార్త):



ఆధ్యాత్మికతతో పాటు సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహదపడుతుందని ఎర్రవరం బాల ఉగ్ర నరసింహస్వామి ప్రధానార్చకులు నరసింహమూర్తి శర్మ అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో బోధన ఉపేందర్ స్వామి స్వగృహంలో హరిహర సుతుడు అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాలను గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం చేసి, వివిధ రకాల పూలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి పారవశ్యంతో, అకుంఠిత దీక్షతో స్వాములు దీక్ష చేయడం ఆనవాయితీ అన్నారు. దీక్ష వలన ఆత్మీయతతో పాటు ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు అయ్యప్ప మాలధారణ ఎంతో దోహదపడుతుందని అన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో 41 రోజులు దీక్ష చేయడం అభినందనీయమన్నారు. పవిత్రతకు మారుపేరైన కార్తీకమాసంలో అయ్యప్ప మాలధారణకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఆయన తెలిపారు. అత్యంత భక్తి శ్రద్ధలతో లోక కళ్యాణం కోసం పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా స్తుందన్నారు. అయ్యప్ప స్వాముల భజన పాటలతో అక్కడి ప్రాంతమంతా మారుమ్రోగింది. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల మధుయాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పల్స్ మన్సూర్, నాయకులు ముక్కినేని పురుషోత్తంరావు, మేకల శ్రీనివాస్ యాదవ్, అప్పారావు, అయ్యప్ప స్వామి భక్తులు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

.నాగారం జనవరి 3 ప్రభాతవార్త



భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని నాగారం మండల తహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మనువాదం మహిళల పై ఉక్కు పాదం మోపిన సమయంలో సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో చదువు నేర్చుకుని తన పరిసర ప్రాంతాల్లో ఉన్న మహిళలకు చదువు నేర్పిన గొప్ప వ్యక్తి ఆమె అని అన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయురాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య ఎంఈఓ ప్రభాకర్ సన్మాన గ్రహీతలు ఆర్. జానకి బి కృష్ణవేణి ఎం ఆనంద కే సుకన్య డి అనిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి అమ్మవారికి ఘనంగా శాకాంబరి అలంకారంతో అర్చనలు



మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీగోదాదేవి అమ్మవారికి అనేక రకాల కూరగాయలతో శాకాంబరి అలంకరణ, అమ్మవారికి విశేష అర్చనలు, అభిషేకములు, 19వ తిరుప్పావై పాశుర పఠనములు, పారాయణములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవ నామస్మరణ భజనలు, పల్లకీ సేవలు, హారతులు, గుడి సేవలు, ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణవమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రద, తిరునగరు వెంకటేశ వాచార శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

.నూతనకల్.. జనవరి 3 ప్రభాతవార్త.



.మండల పరిధిలోని మా చినపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం, పుట్టి నరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఉపాధ్యాయులు సంతోష్, సురేష్, బాలాజీ, విభవ, అంగన్వాడీటీచర్స్ మంగ, ఎల్లమ్మ, గౌరి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

.నూతనకల్.. జనవరి 3 ప్రభాతవార్త.



.మండల కేంద్రంలో నాగార్జున ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మారగాని విజయలక్ష్మి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండాలి

## - ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి



మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త

స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి మహిళ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాల్లో మండల విద్యాధికారికాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో, ఉద్యోగరంగంలో ఉన్నతస్థాయిలో ఉండాలని కోరారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ మహిళ ఉపాధ్యాయినిలు ఫాతిమాబీ, శాంతి, సునితకుమారి, అరుణకుమారి, ఇందిర, ఓరుగంటి వాసవి, జానకి, వింధ్య, తస్లీమాలను మండల విద్యాశాఖ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాములునాయక్, పోసగండ్ల నారపురెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు 200 మందికి స్టీల్ తంబ్లర్లు అందజేసిన దాతలు

మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత, కందిబండ ప్రాథమికోన్నత పాఠశాలల్లో గల 200 మంది విద్యార్థులకు శుక్రవారం దాతలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నన్నపురాజు జయ ప్రద విద్యార్థులకు రాగిజావ తాగే స్టీల్ తంబ్లర్లను ఉచితంగా అందజేశారు. దాతను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో షేక్ ఫాతిమాబి, నరహరావు, శ్రీరంగరాజు, సబిత, రామలింగేశ్వరరావు, నాగవాసిని, రవి, సఫియా, శ్రీనివాస్‌తోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఎర్రగట్టుతండాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సూపర్ చెక్ చేసిన ఎంపిడివో

మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని ఎర్రగట్టుతండాలో శుక్రవారం ఇందిరమ్మ 10 ఇండ్లను ఎంపిడివో ఖాజా అజ్జర్ అలీ సూపర్ చెక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో స్థానిక కార్యదర్శులు సర్వే చేసిన తర్వాత తాము సూపర్ చెక్ చేస్తామని ఎంపిడివో అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి షేక్ మోసిన్‌తోపాటు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అదుపుతప్పిన బైక్ ఇద్దరికి గాయాలు

గరిడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండల పరిధిలోని మర్రికుంట గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. గడ్డిపల్లి వైపు నుంచి గరిడేపల్లి కి మోటార్ సైకిల్ పై ఇద్దరు యువకులు వస్తుండగా మర్రికుంట గ్రామ శివారులో మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొంది. ఈ ప్రమాదాల్లో చిలుకూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన కొనకంచి దిలీప్ కుమార్ కి తీవ్ర గాయాలయ్యాయి మరొక యువకుడు ఆకు పాముల గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డిగా గుర్తించారు. ఆనందరెడ్డికి స్వల్ప గాయాలు కాగా దిలీప్ కుమార్ పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. గాయపడిన ఇద్దరు వ్యక్తులు 108 ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు